విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 12 ఏప్రిల్ 2025 8 పేజీలు

మోదీ విధానాలు వినాశకరం

కార్పొరేట్‌ల కోసమే నక్సలైట్ ఊచకోత, వక్ఫ్ బోర్డు చట్ట సవరణ : సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నరేంద్ర మోదీ విధానాలు రోజురోజుకు వినాశకరంగా మారిపోతున్నాయని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్‌లో నక్సలైట్‌ల ఊచకోత మానవత్వానికే మాయని మచ్చలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసమే ఈ దారుణానికి మోదీ ఒడిగట్టారని విమర్శించారు. ముస్లిం ప్రజల అభ్యున్నతి కోసం, ప్రార్థనా మందిరాల కోసం కేటాయించిన లక్షలాది ఎకరాల వక్ఫ్ భూములను కూడా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్ట డానికి వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును రాజ్య సభలో దుర్మార్గంగా పాస్ చేసిన మోదీ ప్రభుత్వం ముస్లిం సమాజాన్ని తీవ్రమైన మానసిక క్షోభకు గురిచేసిందని మండిపడ్డారు. అధికారం ఉంది కదా అని బలహీనులపై ప్రతాపం చూపుతామంటే చూస్తూ మిగతా 2 లో ...

సమసమాజ దార్శనికుడు మహాత్మాపూలే

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సమాజంలోని అసమానతలను తీవ్రంగా వ్యతిరేకించి కుల, మత భావనపై, మహిళా సాధికారత సాధనకై తన జీవితాంతం శ్రమించిన సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని మిగతా 2 లో ...

వక్ఫ్ చట్ట సవరణ పై భగ్గుమన్న ముస్లీంలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లీంలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ బిల్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం ప్రార్ధనల అనంతరం వించిపేట నైజాంగేట్ సెంటర్ నుంచి పంజా సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్ల కార్డులను ప్రదర్శించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు ముస్లీంలు వ్యతిరేకిస్తున్న నేపధ్యంలో పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. నైజాంగేట్ సెంటర్ నుంచి పంజాసెంటర్‌కు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్సర్ మిగతా 2 లో ...

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి. మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర - వినుకొండ : రాజ్యాంగాన్ని రక్షించుకొనుటకు, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనుటకు పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది మొదలుకొని నేటి వరకు 12 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నాడు ప్రధానమంత్రి అభ్యర్థిగా నరేంద్ర మోడీ గారు దేశ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని మిగతా 2 లో ...

వేసవి వచ్చింది.. తస్మాత్ జాగ్రత్త

వివరాలు 4 లో ...

రైతు, కౌలు రైతుల రుణాలు రద్దు చేయాలి

వివరాలు 2 లో ...

రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తున్న ప్రభుత్వం

వివరాలు 3 లో ...

జ్యోతిరావు పూలే సిద్ధాంతాలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన సంఘ సంస్కర్త సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలేని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు, సామాజిక ఉద్యమానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు. భారతీయులంతా ఒకటేనని సమాజంలో అసమానతలను రూపుమాపి ప్రతి ఒక్కరూ సమానమనే భావనకు ఆద్యుడు పూలేనన్నారు. మనిషికి విద్య జ్ఞాన జ్యోతిలాంటిదని విశ్వసించిన మిగతా 2 లో ...

విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్న బార్లపై

చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సమయాపాలన లేకుండా మద్యం అమ్మకాలు చేస్తున్న బార్ల పై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవింద రాజులు డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడ మిగతా 2 లో ...

విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్న బార్ల పై చర్యలు తీసుకోండి

మారుతినగర్‌లోని ఎక్సైజ్ శాఖ జిల్లా కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ సూపరింటెంట్ వంశిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లంకా గోవిందరాజులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బార్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా విజయవాడ నగరంలో సింగ్ నగర్, ప్రకాష్ నగర్, కండ్రిక, హనుమాన్ పేట, కృష్ణలంక, గాంధీనగర్, చలసాని నగర్, కబేలా, భవానిపురం, మిల్క్ ఫ్యాక్టరీ, చిట్టినగర్ ప్రాంతాలలో అనేక బార్లు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాత్రి మూడు గంటల వరకు తెల్లవారుజామున 5 గంటల నుండి అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా రోజువారీ కార్మికులు, రవాణా రంగానికి సంబంధించిన లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ఎక్కువగా సంచరించే ప్రాంతాలలో మద్యం అమ్మకాలు బ్లాక్‌లో అమ్మకాలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని హరింప చేయడంతో పాటు పలు ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయన్నారు. ఇప్పటికే పలుమార్లు ఏఐవైఎఫ్ గా విజయవాడ నగరంలో ఉన్నటువంటి పలువురు అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించినటువంటి పరిస్థితులు., ఇబ్రహీంపట్నం, నందిగామ, తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట నియోజకవర్గాలలో రాష్ట్ర సరిహద్దు గ్రామాలలో బెల్టు షాపుల నిర్వహణ విపరీతంగా సాగుతున్నాయన్నారు. సమయంతో సంబంధం లేకుండా అక్రమ మద్యం అమ్మకాలు చేపట్టడం ద్వారా అనేక ప్రమాదాలతో పాటు గ్రామాలలో గొడవలు చోటు చేసుకున్న పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. చొరవ తీసుకొని బార్ల యజమానులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను ,శాంతి భద్రతలను కాపాడాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సమితి అండ్ విజయవాడ నగర సమితిగా కోరారు. వినతి పత్రం ఇచ్చిన బృందంలో నాయకులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, ఐ ఆంజనేయులు, బర్రె రాజా, గంట మమత, నరేష్, షైనీ, తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

మోదీ విధానాలు వినాశకరం

ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇది ఇంతటితో ఆగదని క్రిస్టియన్ ఆస్తులపై కూడా తమ కార్యాచరణ ప్రారంభిస్తారని, అనంతరం హిందూ దేవాలయాల ఆస్తులను కూడా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తామని దుయ్యబ ట్టారు. అన్ని మతాల ఆస్తులను కాజేయడానికి కుట్ర పన్నుతున్నాడని అన్నారు. దేశంలోని ఏ మతానికో, కులానికో మోదీ అనుకూలం కాదని, దేశాన్ని దోచుకునే గుజరాత్ పెట్టుబడిదారులకు అనుకూలమని విమర్శించారు. తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి మతాన్ని వాడుకుంటున్నారని మండిపడ్డారు. పెట్టుబడిదారుల సొమ్ముతో ఎన్నికల్లో గెలవడం అధికారం చేపట్టిన తరువాత పెట్టుబడిదారుల అవసరాలు తీర్చడమే మోదీ పనిగా పెట్టుకున్నారని అన్నారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని లౌకికశక్తులు, ప్రజాస్వామ్య వాదులు, అన్ని వర్గాల ప్రజలు పోరాటానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఆదర్శభావాలు కలిగిన జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమాలు ప్రతి జిల్లాలో ప్రభుత్వం నిర్వహించాలని జంగాల డిమాండ్ చేశారు.

నేడు గుంటూరుకు నారాయణ: కోట మాల్యాద్రి

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా గుంటూరులో ఈ నెల 12న జరిగే నిరసన కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ హాజరుకానున్నట్లు సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తెలిపారు. ఉదయం 10 గంటలకు గుంటూరు మల్లయ్యలింగంభవన్ నుంచి మాయాబజార్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన అనంతరం జీఓలు దగ్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, సీపీఐ నగర సమితి సభ్యులు, ప్రజాసంఘాల సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు, లౌకికవాదులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు మేడా హనుమంతరావు, షేక్ వలి, దేవానాయక్, జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ దార్శనికుడు మహాత్మాపూలే

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప అన్నారు. జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ శూద్రులు చదువుకొన రాదని, మహిళలు వంటింటికే పరిమితం కావాలని, అంటరానితం పాటింపు వంటి సనాతన భావాలపై తిరుగుబాటు చేసి, తన భార్య సావిత్రిభాయి పూలేని అనేక ఆటంకాలమధ్య, అనేక అవమానాలను భరించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది, దేశమనే దేహానికి శూదులు, అతిశూద్రులే శరీర నిర్మాణం, వారే రక్తనాళాలని నినదించిన మహనీయుడు పూలేఅని కొనియాడారు. పూలే ఆశయాలను దళితులు, వెనుకబడిన వర్గాల (బి.సి) ప్రజలు, మైనార్టీలు, పేదలు మరింత పట్టుదలతో నెరవేర్చడానికి ఉద్యమించాలన్నారు. సమసమాజ నిర్మాణంకోసం సాధించుకొన్న స్వాంత్ర్య లక్ష్యాలకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని ఫలితంగా రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడ్డాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేతివృత్తిదారుల సమాఖ్య కార్యదర్శి బి. వెంకటరావు, డి.హెచ్. పి.ఎస్. నగర అధ్యక్షులు సంగుల పేరయ్య, చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు తాడి పైడియ్య, ఉపాధ్యక్షులు మోకా దుర్గారావు (చిన్ను), రాయన గురునాథం, ఎం. జగనాథం, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ పై భగ్గుమన్న ముస్లీంలు

మాట్లాడుతూ దేవుడికి అంకితం చేస్తూ ముస్లీం దాతలు ఇచ్చిన భూములు వక్ఫ్‌బోర్డ్ పరిధిలో అనాదిగా ఉన్నాయన్నారు. వక్ఫ్ ఆస్తులపై కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ముస్లీంపై ద్వేషంతో బడాబాబులకు అంటగట్టడానికి చట్టంలో మార్పులు తీసుకొవచ్చిందన్నారు. పేదలకు చెందాల్సిన భూములను లాక్కోవడం ద్వారా ముస్లీంలను ఆర్థికంగా బలహీనులను చేసి రాజకీయంగా, సామాజికంగా ఎదగకుండా చేయాలన్నది బీజేపీ లక్ష్మన్నారు. బీజేపీకి కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు, ఇండియా కూటమిలు వ్యతిరేకంగా పోరాడుతున్నాయన్నారు. ఎన్డీఏ భాగస్వాములు కలిగిన పార్టీలు బీజేపీ సంక కింద చేరి ప్రజలను మోసం చేస్తుందన్నారు. ముస్లీంపై బీజేపీ తెచ్చిన ప్రతి నల్లచట్టాలకు ఎన్డీఏ కూటమి మద్దతు ఇచ్చిందన్నారు. బిల్లుకు అనుకూలంగా బీహార్ ప్రభుత్వం ఓటు వేసిందన్నారు. బిల్లుకు వ్యతిరేకంగా పలువురు ముస్లీం ఎమ్మెల్యేల తమ పదవులకు రాజీనామా చేశారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లీంలకు వెన్నుపోటు పొడిచారన్నారు. ఇఫ్తార్ విందుకు వచ్చి ముస్లీంలకు అండగా ఉంటానని, ముస్లీంలను నట్టేటముంచారన్నారు. ఏపీలోని ముస్లీం ఎమ్మెల్యేలు కూడా వెంటనే రాజీనామా చేయాలన్నారు. ఎంసీపీఐ(యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఖాదర్ బాషా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు హాయంలో బీజేపీకి మద్దతు ఇచ్చినప్పుడు మంత్రి బషీరుద్దీన్ బాబూఖాన్ రాజీనామా చేసి నిజమైన మైనారిటీ అంటే ఎంటో సందేశం ఇచ్చారన్నారు. తక్షణమే వక్ఫ్ చట్టంకు మద్దతు ఇచ్చిన చంద్రబాబు మంత్రి వర్గంలో ఉన్న మైనారిటీ మంత్రి ఫరూక్, ముస్లీం ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం నాయకులు సమీర్ మాట్లాడుతూ బీహార్‌లోని ముస్లీం

రైతు, కౌలు రైతుల రుణాలు రద్దు చేయాలి

ఏపీ రైతు సంఘం ఉపాధ్యక్షుడు మల్నీడి యల్లమందారావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అఖిల భారత రైతు సంఘం 90వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇబ్రహీపట్నం మండలం కొటికలపూడి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైష్ట రైతు సంఘం ఉపాధ్యక్షుడు మల్నీడి యల్లమందరావు మాట్లాడుతూ ప్రధానమైన వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. రైతాంగ ఉత్పత్తులకు లాభసాటి ధరలు లేక, అప్పులపాలైన రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆత్మహత్యల నివారణకు ఒక్క పర్యాయం అన్ని రకాల పంట రుణాలను రద్దు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మద్దతు ధరలు గిట్టుబాటు లేనందున కేరళ, తెలంగాణా, కర్ణాటక, బరిస్సా రాష్ట్రాల్లో రైతులకు బోనస్ ఇస్తున్నారని, మన రాష్ట్రంలో కూడా రైతాంగానికి బోనసు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మల్నీడి గోవిందరామ, సిహెచ్.ప్రకాష్, సుబ్బారావు, మేకల సుబ్బారావు, సీతారామయ్య, మల్నీడి గోవిందరామ, అబ్బూరి శ్రీనివాసరావు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే సిద్ధాంతాలు ఆదర్శనీయం

ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ అచారించాలన్నారు. 19వ శతాబ్దంలో ఫ్రెంచ్ ఉద్యమంలో పాల్గొని పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అహర్నిసలు పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలేనని గుర్తు చేశారు. ఆయా వర్గాల్లో ఆత్మస్థైర్యం నింపి వారి హక్కుల కోసం పోరాటం చేయడంతో పాటు సాధికారత దిశగా కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. గాంధీజీ కంటే ముందే మహాత్మా అని బిరుదు పొందడం ఆమన దార్శనీకతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమాధికారి లక్ష్మీదేవమ్మ, సహాయ సంక్షేమాధికారి శ్రీనివాసరావు, ఏఐవో రాజేంద్రబాబు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రజనీకుమారి, హేమప్రియ, ఆంజనేయులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

వంద రోజులలో ధరలు తగ్గిస్తామన్నారని ఈ 11 సంవత్సరాల్లో సామాన్యులు కొనుగోలు చేసే సరుకులు వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేద ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి సామాన్య ప్రజల జీవనం పెను భారమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. బిజెపి ప్రజా వ్యతిరేక కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో సిపిఐ నాయకులు నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు పిన్న బోయిన వెంకటేశ్వర్లు, రాయబారం వందనం, సోమవరపు దావీదు మల్లవరపు రవి బొప్పారావు మల్లికార్జున షేక్ మస్తాన్ దారువేముల మరీ బాబు లు వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు షేక్ కరీం షేక్ సుభాని షేక్ ఖాసిం సయ్యద్ నాగూర్ మేడ వీరయ్య గురువులు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫ్రైడే డ్రై డే పాటించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : దోమలతో కలిగే వ్యాధుల నియంత్రణకు ఫ్రైడే డ్రై డేగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని వీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శుక్రవారం రామకృష్ణాపురం 30వ డివిజన్ బుడమేరు కాలువ ప్రాంతాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. అక్కడ నివసిస్తున్న ప్రజలు వారి ఇళ్లలోని నీటి నిల్వలను శుభ్రం చేసి ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి అవగాహన కల్పించి దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించడం వల్ల ప్రజలు ఖచ్చితంగా దోమల వల్ల అనారోగ్యం పాలవకుండా ఉండవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా గూడూరులో ముస్లీంల పాదయాత్ర

విశాలాంధ్ర- గూడూరు : వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముస్లిం సోదరులు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం గూడూరు చేరుకుంది. గురువారం విజయవాడ ఆటోనగర్ బస్ టెర్మినల్ సమీపంలోని సిద్దిఖియా షాది ఖానా నుండి మచిలీపట్నం వరకు మహా పాదయాత్రకు ముస్లిం సోదరులు శ్రీ కారం చుట్టారు. తొలి రోజు ఉయ్యూరు వరకు సాగిన పాదయాత్ర... రెండవ రోజు శుక్రవారం పామర్రు, నిడుమోలు గ్రామాల మీదుగా గూడూరు జామియా మసీదు కు చేరుకుంది. ఈ సందర్భంగా గూడూరు జామియా మసీదు కమిటీ ఘన స్వాగతం పలికింది.మసీదు కమిటీ కార్యదర్శి ఎం ఎ సలీం మాట్లాడుతూ ముస్లిం సమాజానికి తీరని అన్యాయం చేసే వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ పాదయాత్ర చేపట్టడం అభినందనీయం అన్నారు. పాదయాత్రకు మద్దతు ప్రకటించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాదయాత్ర మచిలీపట్నం దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగింది.

వెనుకబడిన వర్గాల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం



విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వెనుకబడిన వర్గాల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కల్పిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక పురోగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో లబ్దిదారులకు ఆటోలు, ఆర్థిక సహాయం చెక్కులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు సబ్సిడీపై రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 400 మంది లబ్దిదారులకు రూ.8 కోట్ల 5లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకం లబ్దిదారులు 50 మందికి రూ.50లక్షలు సబ్సిడీ, మరో రూ.50లక్షలు బ్యాంకు రుణాలను అందజేయడం జరిగిందన్నారు. వెనుకబడిన వర్గాల వారు స్వయం ఉపాధి పథకాలను చేపట్టేందుకు ముందుకు వస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీని మంజూరు చేసి బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. లబ్దిదారులు ఆటోలు, చిరు వ్యాపారాలు, జనరిక్ మెడికల్ షాపులు నిర్వహించుకునేందుకు బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సమాజంలో జీరో పావర్టీని సాధించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల్లో దాన స్ఫూర్తిని వినియోగించుకుని ప్రభుత్వం, ప్రైవేట్, పబ్లిక్, పీపుల్స్ భాగస్వామ్యంతో పి4 ద్వారా రానున్న ఐదేళ్లలో పేదరికాన్ని నిర్మూలించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో లక్ష్మీనరసింహం, అధికారులు శ్రీనివాసరెడ్డి, లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే నివాళులు

విశాలాంధ్ర-గుడివాడ : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని స్థానిక సీపీఐ కార్యాలయంలో మహత్య జ్యోతరామ్ చిత్రపటానికి పలు ప్రజా కార్మిక సంఘాల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, సహయ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల వెంకట నరసింహారావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కన్వీనర్ సురేష్, సిపిఐ సినీయర్ నాయకులు గుడిపూడి బాబురావు, నాయకులు శ్రీను, దుర్గారావు, మోస లంకా సురేష్,తదితరులు పాల్నొన్నారు.

ఐ.ఎన్.టి.ఎస్.బిలో ప్రతిభ చాటిన శ్రీ చైత్యన విద్యార్థులు

విశాలాంధ్ర-నందిగామ : ఐ.ఎన్.టి.ఎస్.బి (ఇండియన్ నేషనల్ టాలెంట్ చర్చ్ బలం పియాడ్)లెవల్-2 పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభినందించారు గ్రాండ్ బహుమతులు గెలిచిన సందర్భంగా శ్రీ చైతన్య యాజమాన్యంతో కలిసి నందిగామ పట్టణం కాకాని నగర్ నందు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం వారికి వచ్చిన బహుమతులను తంగిరాల సౌమ్య వారికి అందజేశారు.

పెనమలూరులో దారుణం

- కొడుకును చంపి తండ్రి ఆత్మహత్య

విశాలాంధ్ర -విజయవాడ క్రైం: అప్పుల భారం, ఆర్థిక ఇబ్బందులు, ఆ కన్న తండ్రిని కర్కశంగా మార్చేశాయి. ఏడేళ్ల అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారుడి ఊపిరి తీసి తను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కృష్ణాజిల్లా పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. యనమలకుదురుకు చెందిన సాయి ప్రకాష్‌రెడ్డి వన్‌టౌన్‌లోని బంగారు అభరణాలు తయారు చేసే పనులు చేస్తుంటాడు. అతని భార్య లక్ష్మీ భవానీ ఓ మెడికల్ షాపులో పనిచేస్తుంది. వీరికి ఒక కుమారుడు తక్షీల్, కుమార్తె ఉన్నారు. సాయి ప్రకాష్ రెడ్డి కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. గురువారం ఐస్‌క్రీమ్‌లో సైనెట్ కలిపి తన కుమారుడికి తినిపించి, తను కూడా తిని ప్రాణాలు విడిచారు. కుమార్తె ఐస్‌క్రీమ్ తినకుండా ప్రమాదం నుంచి బయటపడింది. ఈ ఘటనలో తండ్రితో పాటుగా ఆ బాలుడు కూడా ప్రాణాలు విడిచాడు. అయితే ఆత్మహత్యకు ముందు సాయి ప్రకాష్ రెడ్డి తన స్నేహితుడికి సైనైడ్ తీసుకున్న విషయాన్ని మెసేజ్ పెట్టారు. దీంతో సాయి ప్రకాష్ రెడ్డి, తక్షిల్ ఐస్‌క్రీమ్‌లో సైనైడ్ తీసుకుని చనిపోయిన విషయం తెలిసింది. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. ఈఘటన చూసిన వారికి కన్నీరు తెప్పించింది.

అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు

విశాలాంధ్ర-కూచిపూడి : రెవెన్యూ సేవలకు సంబంధించిన సర్వీస్ చార్జీలు ప్రభుత్వం నిర్ణయించిన సిటిజన్ చార్టర్ లో ప్రకటించిన రుసుము కంటే అధికంగా తీసుకోరాదని, ఆ విధంగా తీసుకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ కే మస్తాన్ హెచ్చరించారు.. ఆయా కేంద్రంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన29 సేవలకు తీసుకోవాల్సిన ధరల పట్టిక విడుదల చేశారు. నిర్వాహకులుఅధిక ధరలు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోగలమని స్పష్టం చేశారు.

శనివారం రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ముఖ్య కార్యదర్శి. ఆదేశాలు. ఈనెల 12వ తారీకు రెండవ శనివారం సెలవు రద్దు చేస్తూ యధావిధిగా అన్ని సబ్.రిజిస్ట్రార్ కార్యాలయాలులో రిజిస్ట్రేషన్స్ యధావిధిగా కొనసాగుతాయని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆఫ్ గవర్నమెంట్ ఆర్పి సిసోడియా జారీ చేసిన ఉత్తర్వులు సబ్.రిజిస్ట్రార్ కార్యాలయాలకు చేరాయి. ఈ విషయాన్ని పరిశీలించి దస్తావేజులేఖరులందరూ హాజరు కావాల్సిందిగా మొవ్వ రిజిస్ట్రారు(ఇన్చార్జి) ఎం. గణేష్ గణేష్ బాబు సూచించారు.

సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బీసీ హక్కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే 198వ జయంతిని విజయవాడ కొత్తపేట బంగారే కొట్టు సెంటర్ లోని కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. సంఘ నాయకులు రాయన చిన్ని, కోరగంజి రమణ, కొరికాని నాగు, హరి, కోళ్ల రజిని కుమార్, మాజీ కార్పొరేటర్ కోళ్ల సుధారాణి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, కార్పొరేటర్ బోయ సత్తిబాబులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారదు మాట్లాడుతూ 1927 ఏప్రిల్ 11 మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిరావు పూలే కేవలం 63 సంవత్సరాల మాత్రమే జీవించారని, వారి జీవిత కాలంలో కుల వివక్షతకు వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన పోరాట యోధుడని, అలాగే మంచి రచయితని కుల వివక్షత పై తనకున్న భావజాలాన్ని గ్రంధాల రూపంలో "గులాం గిరి"లి అనే ప్రసిద్ధి ప్రసిద్ధి గ్రంధాలను రచించారన్నారు. మన జాతిపిత మహాత్మా గాంధీ కంటే ముందుగా పూలే మహాత్మాగా గౌరవించబడ్డారని, పూలే పోరాట స్ఫూర్తి, వారి జీవితం నాకు స్ఫూర్తిదాయకమని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయంగా ప్రకటించారని గుర్తు చేశారు, అలాగే మహిళలకు సమాన హక్కులు ఉండాలంటే చదువుల్లో మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చి తన భార్య సావిత్రిబాయి పూలే

చదువుకునేందుకు ప్రోత్సహించటం వలన సావిత్రిబాయి పూలే భారతదేశంలోని మొదటి మహిళా ఉపాధ్యాయులు కాబడ్డారని చెప్పారు. సావిత్రిబాయి పూలే కూడా చదువుకునే కాలంలో అగ్రవర్ణాల వారి చేత చేదారింపులు, అవమానాలకు గురయ్యారని తెలియజేశారు. వారి పోరాట స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు, అనంతరం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సంఘం వారు ఏర్పాటు చేసిన మజ్జిగను స్థానిక ప్రజలకు పంపిణీ పంపిణీ చేశారు.

రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తున్న ప్రభుత్వం

మతసామరస్యం కోరుతూ 13న సమైఖ్యతా శంఖారావం : సొసైటీ ఫర్ కమ్యునల్ హార్మనీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భిన్నమ తాలు, జాతులు, భాషలు, వర్గాలు , సంస్కృతుల సమాహా రంగా ఉన్న మనదేశంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టే విధం గా ఘర్షణలు సృష్టించే విధంగా పాలక భాజపా, ఆరెస్సెస్ వంటి శక్తులు కుట్రలు చేస్తూ ఉన్నాయని, అలాంటి వాటికి ఇకపై ఆస్కారం లేని విధంగా, లౌకిక రాజ్యాంగ హక్కుల్ని పరిరక్షించాలని కోరుతూ సొసైటీ ఫర్ కమ్యునల్ హార్మనీ ఆద్వర్యంలో ఈ నెల 13 న విజయవాడ నగరంలోని సిద్ధార్థ అకాడెమీ ఆడిటోరియంలో సమైక్యతా శంఖారావం సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వహణ జాతీయ కమిటీ చైర్మన్ కే విజయరావు , రాష్ట్ర సమన్వయ కర్త మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో గోడ పత్రిక ను ఆవిష్కరించారు. 13 న జరిగే సదస్సులో రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్ గదీ, సుప్రీం కోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్, యూ పి మాజీ మంత్రి మోయిద్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అజీజ్ పాషా,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తదితరులు వక్తలుగా పాల్గొంటున్నారని వివరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి హెచ్ బాబురావు మాట్లాడుతూ ఇటీవల వివిధ వర్గాల వాళ్ళు వివిధ రకాల శంఖారావాల పేరుతో నానా యాగి చేశారని, పాలకులే మతం, భక్తి పేరుతో రోజుకో మాటలు చెప్తూ ఉన్నారని వాటికి ప్రత్యామ్నాయంగా ఈ సదస్సు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మైనారిటీ హక్కుల రాష్ట్ర కన్వీనర్ షేక్ బాజీ , సీనియర్ న్యాయవాది మతీన్, సొసైటీ ఫర్ కమ్యునల్ హార్మనీ కార్యదర్శి అబ్దుల్ రహేమన్, వై కేశవరావు(రైతు సంఘం) కే శ్రీదేవి (ఐద్వా) అనిల్ (ప్రజానాట్యమండలి), సూర్యారావు (డి వై ఎఫ్ ఐ) మోతుకూరి అరుణకుమార్ (అరసం), కే శ్రీనివాసరావు (జే వివి), షఫీ అహ్మద్, సలాముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఎడిటర్‌పై కేసు వెనక్కి

ఏపీయూడబ్ల్యూజే, సామ్నా డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): సాక్షి దినపత్రిక సంపాదకుడు ధనంజయరెడ్డి సహా మరో అరుగురు పాత్రికేయులపై క్రిమినల్ కేసులు బనాయించడాన్ని ఏపీయూడబ్ల్యూజే, చిన్న, మధ్య తరహా పత్రిక సంఘం (సామ్నా) తీవ్రంగా ఖండించాయి. ఈ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహంకు జర్నలిస్టు నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. లక్ష్మీ నరసింహంను కలిసిన వారిలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్కే బాబు, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి పీచ్ రమణారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే అర్బన్ శాఖ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎం.మురళీ కృష్ణ, కార్యవర్గ సభ్యుడు జి. రఘురామ్, అబ్దుల్ ఖదీర్ సీనియర్ నాయకులు జి.రామారావు, బీవీ శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కోశాధికారి సయ్యద్ మహమ్మద్ హుస్సేన్, పాత్రికేయులు జీవన్ కుమార్, ఉన్నారు. అనంతరం డీఆర్వో కార్యాలయంలో ఎదుట బైఠాయించి... 'జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, క్రిమినల్ కేసులు ఎత్తివేయాలి, పత్రికా స్వేచ్ఛను కాపాడాలి' అని నినాదాలు చేశారు. సల్లి ధర్మారావు మీడియాతో మాట్లాడుతూ పాత్రికేయులపై కేసులు రాజకీయ కక్షసాధింపుల్లో భాగమన్నారు. సాక్షి గత ఎడిటర్ మురళీపైనా కేసు పెట్టారని గుర్తుచేశారు. విలేకరి వార్త రాస్తే ఎడిటర్‌పై కేసు పెట్టడం సరికాదన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని పాలకులకు హితవు పలికారు. ఎస్కే బాబు మాట్లాడుతూ ఎడిటర్‌పై బనాయించిన కేసు అక్రమమని, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై కేసులు బనాయిస్తే తమ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎడిటర్‌పై కేసు అప్రజాస్వామికమని, పాత్రికేయులపై కేసులు పెడితే ప్రతిఘటిస్తామని సీహెచ్ రమణారెడ్డి అన్నారు.

కోర్టు ప్రకటన

In the Court of the Motaor Accident Claims Tribunal Cum XII Addl District judge at Vijayawada
M.V.O.P No: 417/2019
Between:-
Inumurthi Varalakshmi&two other ....Petitioners
And
Gera Subramanyam and others ....Respondents
To,
R4: Pallapothu Saraswathi, w/o. Late Sardar Raju, Hindu, aged about 39 years, House-wife, R/o. 70-10-14, Santhi Nagar, 2nd Line, Patamata, Vijayawada, NTR District
R5 Pallapothu Radha,D/o Late Sardar Raju, Hindu, aged about 21 years, Student, R/o. 70-10-14, Santhi Nagar, 2nd Line, Patamata, Vijayawada, NTR District.
R6: Pallapothu Ravi Kumar. S/o. Late Sardar Raju, Hindu, aged about 20 years, Student, R/o. 70-10-14, Santhi Nagar, 2nd Line, Patamata, Vijayawada, NTR District.

పై నెంబరు పిటీషను లో పిటీషనర్స్ , రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఇనుమూర్తి రాంప్రసాద్ నకు నష్టపరిహారం కోరుతూ పై పీటీషన్ దాఖలు చేయగా, సదరు 4వ,5వ మరియు 6వ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట ది.14-05-2025 ఉదయం గం॥ 10.30 ని॥లకు వాయిదా అయి ఉన్నది. కావున మీరు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా హాజరై మీ ఆక్షేపణల తెలువు కోనవలెను. లేని యడల పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 14-05-2025
ఇట్లు:- వి.రాయప్ప, న్యాయవాది,
మొగల్‌రాజపురం, విజయవాడ-10

దేశంలో మత కల్లోలం సృష్టిస్తున్న బీజేపీ



విశాలాంధ్ర గన్నవరం : దేశంలో మతకల్లోలం సృష్టిస్తున్న బిజెపి ప్రభుత్వం అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెలగపూడి ఆజాద్ విమర్శించారు. శుక్రవారం గన్నవరం సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ జాతీయ పార్టీ ఆదేశాల ప్రకారం బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా గన్నవరంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. మోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ఎన్నిసార్లు పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు పెంచిందో లెక్కలేదు అన్నారు. మోడీ వచ్చేసరికి డీజిల్ ధర రూ.55 పెట్రోల్ రూ.60 గ్యాస్ రూ.450 ఉండేదాని ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లుగా పెంచుతుందని విమర్శించారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీలు పెనుబారంగా మారిందని విద్యుత్తు సంస్కరణల పేరుతో స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ భారలు మోపిందన్నారు. రాష్ట్రాలకు నజరాలు ఎర్రగా చూపి వేల కోట్లు విద్యుత్తు భారం మోపిందని అన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి చంద్రబాబునాయుడు ప్రభుత్వం బిజెపికి దాసోహం చేస్తుందన్నారు. పవన్ కళ్యాణ్ ఎన్డీఏలో భాగస్వామ్యంగా ఉండి సంఘ పరివార్ శక్తులతో ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యవర్గ సభ్యులు ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ బిజెపి ప్రజావ్యతిరేక విధానలకు నిరసనగా ప్రజాస్వామ్య లౌకిక శక్తులు యువజన విద్యార్థులు కార్మిక రైతులు రైతు కూలీలు అన్ని వర్గాలు ప్రజలు నిరంతర పోరాటం చేయాల్ని ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు శనగల సుబ్బారెడ్డి కట్టవరపు విజయరావు కాట్రగడ్డ, రామచంద్ర జోషి, సభ్యులు నూతక్కి మోహన్‌రావు కట్టవరపు మోహన్ రావు నందం బసవేశ్వరరావు, నాగేశ్వరావు చాగంటి పాటి భవాని ప్రసాద్, చాగంటిపాటి అశోక్‌కుమార్, గోగం ధనబాబు, రేమల్లి రాజేష్ గురువయ్య, కూరటి సుగుణరవు, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PENTAPATI KASEE VARA LAKSHMI, (Old Name) W/o SRINIVASA RAO, resident of D.No. 76-8/6-4/1, Gudivada Rama Rao street, Bhavanipuram, Vijayawada-12, NTR District, A.P. I have changed my name as **KINTADA KASI VISALAKSHMI, (New Name) W/o SRINIVASA RAO,** Hereafter, my Name is known as **KINTADA KASI VISALAKSHMI, (New Name) W/o SRINIVASA RAO,** for all purposes.

ప్రజాస్వామ్య పరిరక్షణకై కదలిరండి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజలంతా కదిలి రావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్ర బెనర్జీ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త ప్రచార ఆందోళనలో భాగంగా శుక్రవారం చల్లపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుండి భారతదేశం అన్ని రంగాల్లోనూ తిరోగమనం వైపు పయనిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతనమైందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి డాలర్ విలువ రూ.64 ఉండగా, నేడు అది రూ.88కి ఎగబాకిందన్నారు. దేశ జి.డి.పి రేటు పాతాళంలో ఉంటే, నరేంద్రమోడీ బంధువులు, స్నేహితులైన గుజరాత్ కార్పొరేట్ల ఆర్థిక పెరుగుదల రాకెంట్ కంటే వేగంగా దూసుకుపోతుందని ఎద్దేవా చేశారు. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి రూ. 450 ఉన్న వంటగ్యాస్ ఇప్పుడు రూ. 870 అయ్యిందని పేర్కొన్నారు. మూలిగే నక్కపై తాటికాయపడ్డ చందంగా విద్యుత్ ఛార్జీలు భారం ప్రజలకు పెనుశాపంగా మారిందని విమర్శించారు. మనరాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి చంద్రబాబునాయుడు ప్రభుత్వం బిజెపికి దాసోహం అయ్యారని, పవన్ కళ్యాణ్ ఎన్డీఏలో భాగస్వామిగా ఉండి, సంఘపరివార్ శక్తులకు ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ఆజ్ఞలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం శిరసావహిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నరేంద్రమోడీ విధానాల్ని తూ.చ. తప్పకుండా అమలు జరిపిందని, . నేడు ప్రతిపక్షంలో ఉన్న వైసిపి నరేంద్రమోడీ విధానాలను విమర్శించలేని బలహీనమైన స్థితిలో ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజల పక్షాన నిరంతరం పోరాడే భారత కమ్యూనిస్టుపార్టీని బలోపేతం చేయడానికి ప్రజలందరూ తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, సీపీఐ నాయకులు చంద్ర సుబ్బారావు, కొర్రపాటి ముఖర్జీ, నక్కా శీను, కొల్లూరి శ్రీధర్, వెంకటేశ్వరరావు,సిద్దాబత్తుల వాసు, నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

వేసవి వచ్చింది.. తస్మాత్ జాగ్రత్త

- అప్రమత్తంగా ఉంటే దొంగతనాల నివారణ సాధ్యమే..
- పిల్లలకు సెలవులకు ఊరు వెళ్లేవారు పోలీసుల సాయం పొందవచ్చు
- ఉచితంగా అందించే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం సేవలు వినియోగించుకోవచ్చు
- చోరీల నియంత్రణకు చర్యలు చేపట్టాం

'విశాలాంధ్ర'తో ఏడీసీపీ(క్రైం) ఎం.రాజారావు

వేసవిలోనే దొంగతనాలు జరగడానికి ఇవే ముఖ్య కారణాలు

- సాధారణంగా మిగిలిన కాలాలతో పోలిస్తే వేసవిలోనే దొంగతనాలు ఎక్కువగా జరగడానికి అవకాశం ఉంటుంది.
- పిల్లలకు స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ఇవ్వడం వల్ల కుటుంబ సమేతంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న బంధువుల ఇళ్లకు వెళ్లడం.
- కొందరు విహార యాత్రలకు, పుణ్యక్షేత్రాల సందర్శన కోసం వెళ్లడం.
- వేసవి ఉక్క తీవ్రత వల్ల ఇంట్లో వేడిగా ఉంటుందని తలుపులు దగ్గరా వేసి గడియపెట్టకుండా పడుకోవడం. మెల్లగా నిద్రలోకి జారుకోవడం.
- ఎక్కువగా ఇళ్లలో ఏసీ ఉన్న గదిలోనే అందరూ నిద్రపోతుంటారు. అందరూ ఒకే గదిలో గడియపెట్టుకుని చల్లగా గాఢ నిద్రలో ఉండటం వల్ల ఇంట్లోనే మిగిలిన గదుల్లో ఏమి జరిగినా గుర్తించలేకపోవడం

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- కుటుంబ సభ్యులు అందరూ ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో తమ ఇంటికి కాపలాగా ఎవరినైనా ఉంచాలి.
- కుటుంబం మొత్తం బయట ప్రాంతాలకు వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇస్తే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం(ఎల్‌హెచ్‌ఎంఎస్)ను ఉచితంగా అందిస్తారు. దీనివల్ల మీరు ఎక్కడ ఉన్నా ఇంటిని గమనిస్తూ ఉండవచ్చు.
- లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం కావాల్సినవారు 9440906878 నంబర్‌లో సంప్రదించాలి.
- ఇంటికి తాళం వేసి వెళ్లేవారు బంగారు ఆభరణాలు, నగదు, విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్‌లో గానీ, బాగా దగ్గర బంధువుల వద్ద గానీ దాచుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో వదిలి వెళ్లకూడదు.
- నేరచరిత్ర గల వారికి, అనుమానాస్పదంగా ఉన్నవారికి ఎవరూ తమ ప్రయాణాల గురించి ఎటువంటి సమాచారం ఇవ్వకూడదు.

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్: వేసవి వచ్చేసింది. అక్కడక్కడా దొంగతనాలు కూడా జరుగుతున్నాయి. గొల్లపూడి, కొత్తూరు తాడేపల్లిలో ఇటీవల రెండు ఇళ్లలో చోరీలు జరిగాయి. సాధారణంగా వేసవిలో పిల్లలకు స్కూళ్లకు సెలవు ఇవ్వడం వల్ల విహార యాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శనకు కుటుంబ సమేతంగా వెళుతుంటారు. కొందరు ఇళ్లకు తాళాలు వేసి డాబాలపై పడుకుంటూ ఉంటారు. మరికొందరు వేసవి ఉక్క వల్ల ఏసీ వేసుకుని ఒకే గదిలో అందరూ పడుకుని ఆదమరిచి నిద్రపోతుంటారు. ఇటువంటి అవకాశాలను ఉపయోగించుకుని దొంగలు ఇళ్లను గుల్ల చేస్తుంటారు. ముఖ్యంగా వేసవి కాలంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దొంగలు పక్కాగా రెక్కీ నిర్వహించి తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతుంటారు. ఈ నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని విజయవాడ నగరంలో చోరీల నియంత్రణకు చర్యలు చేపట్టినట్లు ఏడీసీపీ (క్రైం) ఎం.రాజారావు తెలిపారు. ఆయన 'విశాలాంధ్ర'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ వేసవిలో చోరీల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

చోరీల నివారణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు

- గత అనుభవాలను, ప్రస్తుత పరిస్థితులను బేరీజు వేసుకుని చోరీల నివారణకు ముందుజాగ్రత్తగా గస్తీ ముమ్మరం చేశాం.
- జైలు నుంచి విడుదలైన పాత నేరస్తులపై నిఘా పెట్టాం.
- దొంగతనాల చరిత్ర కలిగిన వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం.
- ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే దొంగల ముఠాలపైనా నిఘా పెట్టాం.
- అంతర్రాష్ట్ర దొంగలు, అంతర్ జిల్లాల దొంగల గురించి ఆయా ప్రాంతాల నేర విభాగాల అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు వారి సమాచారం తెలుసుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం.
- రాత్రి వేళ అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను ఆపి మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్(ఎంఎస్‌సీడీ) ద్వారా వారి వేలి ముద్రలు తీసుకుని ఫింగర్ ప్రింట్స్ విభాగంతో సరిపోల్చి చూసి నేరస్తులను గుర్తిస్తున్నాం. నేరస్తులు తారసపడితే వెంటనే అదుపులోకి తీసుకుంటున్నాం.
- అపార్ట్‌మెంట్లు, కాలనీల అసోసియేషన్లతో సమావేశాలు ఏర్పాటు చేసి చోరీల నివారణ కోసం తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలపై అవగాహన కల్పిస్తున్నాం.
- ప్రజలు కోరితే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం అందిస్తున్నాం. ముందుగా సమాచారం ఇచ్చిన ఇళ్లను రోజూ తనిఖీ చేస్తూ నిఘా పెడుతున్నాం.
- ప్రజలకు ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇచ్చి, ఈ వేసవిలో నగరంలో చోరీలు, నేరాల నియంత్రణకు సహకారం అందించాలని పోలీసు శాఖ తరఫున కోరుతున్నాం.

రైతులకు అండగా ఆల్ ఇండియా కిసాన్ సభ

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆల్ ఇండియా కిసాన్ సభ రైతులకు అండగా నిలుస్తుందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ పేర్కొన్నారు. ఆల్ ఇండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం వక్కలగడ్డలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ 90 సంవత్సరాల నాడు ఏర్పడిన కిసాన్ సభ రైతుల పక్షాన అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. రైతు పండించిన పంటలకు మద్దతు ధర ఇప్పించడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడంలో ఆల్ ఇండియా కిసాన్ సభ, రైతు సంఘాలు రైతుల పక్షాన పాలకులపై అనేక పోరాటాలు చేశాయన్నారు. తొలుత రైతు సంఘం జెండాను సురేంద్రనాథ్ బెనర్జీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి అట్లూరి వెంకటేశ్వరరావు, రైతు నాయకులు మల్లుపెద్ది బోసు, నక్కా శ్రీను, దాసరి గోపాల కృష్ణ లతోపాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

17న అవనిగడ్డలో జాబ్ మేళా : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. శుక్రవారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ నెల 17వ తేదీ గురువారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్లు జి.పృథ్వీజ, ఆర్.ప్రశాంత్ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ వ్యతిరేకంగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర-తిరువూరు: పట్టణంలోని ముస్లిం మైనార్టీలు ఐకమత్యంగా వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా శుక్రవారం పాత బస్టాండ్ మసీదు దగ్గర నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ, ధర్నా చేశారు. నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై వక్ఫ్ బోర్డ్ ఆస్తుల చట్ట సవరణ వ్యతిరేకిస్తూ మైనారిటీ పై దాడులను ఖండిస్తూ, దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ర్యాలీ, ధర్నాలు నిర్వహిస్తున్న మా ముస్లిం సోదరులకు మద్దతుగా తిరువూరు పట్టణ ఐదు మసీదుల కమిటీ మరియు ముస్లిం పెద్దలు అందరం కలిసి తిరువూరులో భారీ ర్యాలీ నిర్వహించి మైనారిటీ కోసం చేసే ఈ పోరాటం ఆగదు అని అన్నారు.

పారిశుధ్య కార్మికుల బిక్షాటన

విశాలాంధ్ర-తుళ్లూరు : జీతాలు రాక రాజధాని ప్రాంతంలోని పారిశుధ్య కార్మికులు మూడో నెలగా కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం తుళ్లూరులో ఖాళీ ప్లేట్లతో ఆకలి యాత్ర చేపట్టారు. సీఆర్డీఏ కార్యాలయం వరకు ఈ నిరసన కొనసాగింది. కార్మికుల ఆకలి యాత్రకు స్పందించిన స్థానికులు ఆర్థిక సహాయం చేయడంతో పాటు మద్దతు కూడా ప్రకటించారు. కార్మికుల ఆందోళనతో స్పందించిన అధికారులు, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు ఎం.రవి మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి వచ్చింది. జీతాలు ఇవ్వకపోతే విజయవాడలో కూడా భిక్షాటన చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు రూ.21 వేల జీతం చెల్లించాలని, నిలిపిన సామాజిక పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మిక నాయకులు ఎల్.సుఖవేణి, శివపార్వతి, ఎం.మేరీ తదితరులు పాల్గొన్నారు.

టీకాలపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిధిలోని పమిడివారిపాలెం, జరుగులవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రాలలో సూపర్‌వైజర్లు వి.అరుణ, వై.రాజ్యలక్ష్మిలు శుక్రవారం చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించడంపై తల్లులకు అవగాహన కల్పించారు. పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగంగా పోషకాలు ఉండే ఆహారం, చేతుల పరిశుభ్రత, అంటువ్యాధులు తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని కె.లక్ష్మీకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎన్.పద్మజ, వై.బేబీ, పి.శివకుమారి, యానిమేటర్ కుమారి, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

ఎన్‌వీఆర్‌లో ఫేర్‌వెల్ వేడుకలు

విశాలాంధ్ర-తెనాలి : ఎన్‌వీ ఆర్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆడిటోరియంలో శుక్రవారం ఫేర్‌వెల్ సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా నాసా మాజీ సైంటిస్ట్ చందు సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వారి కష్టాన్ని గుర్తించి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నేను కూడా ఈ కళాశాల పూర్వ విద్యార్థినే అని గుర్తుచేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.బి.యస్. అజయ్, లిల్లీ, శ్రీధర్, నాగార్జున, స్వాతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే జయంతి

విశాలాంధ్ర-మంగళగిరి : సామాజిక న్యాయ స్త్రీ విద్య, బహుజనుల సాధికారిక కోసం జీవితాంతం పోరాడిన మహాత్ముడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ ఏఎన్యూ శాఖ ఉపాధ్యక్షుడు ఎర్రగుంట్ల అఖిల్ పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శాఖ కార్యదర్శి పాలెం నాసరయ్య, దిలీప్, జె.కిరణ్, పుష్ప పాల్గొన్నారు.

పొన్నెకల్లులో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-తాడికొండ : ఈ నెల 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొన్నెకల్లు విచ్చేయనున్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ గ్రామంలో పర్యటించారు. ఏర్పాట్లను పరిశీలించారు.

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ముస్లిం మైనారిటీలను అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తాడేపల్లి ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అన్నారు. శుక్రవారం తాడేపల్లి నులకపేట మసీద్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింల ధన, మాన, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వాతంత్ర్య పోరాటంలో ఏ విధంగా పాల్గొన్నారో అదేవిధంగా ఈ సవరణ బిల్లు రద్దయేంత వరకూ అందరి సహకారంతో పోరాటం చేస్తామని అన్నారు. ఇది కేవలం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు రద్దు పోరాటమే కాదని రాజ్యాంగ పరిరక్షణ యుద్ధమని అన్నారు. మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తుందని మండిపడ్డారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ద్వారా ముస్లింల ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టిందని విమర్శించారు. టీడీపీ, జనసేనల వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించేలా ఉన్నాయన్నారు. లౌకిక, మైనారిటీ శక్తులన్నీ సమైక్యంగా ముందడుగు వేసి దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి ప్రతిఘటించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పటాన్ కాసింఖాన్, మహమ్మద్ గోరె బాబు, షేక్ శ్రీను భాష, సలీం భాష, ముప్తి ఆహ్మద్, సయ్యద్ సర్దార్, సుభాని, గని, ఖాజా బాయి, ముప్తి ముకర్రమ్, ఇమ్రాన్, ఇర్ఫాన్, సైదులు పాల్గొన్నారు.

సామాజిక మార్పునకు పూలే కృషి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశంలో మొట్టమొదటి సామాజిక మార్పు కోసం కృషి చేసిన మహోన్నతులు మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఈ నేపథ్యంలో మహాత్మ పూలేకి, సావిత్రిబాయి పూలేకి భారతరత్న అవార్డు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా స్థానిక మార్కెట్ సెంటర్‌లో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్‌సింగ్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఉన్న పూలే విగ్రహం పక్కన సావిత్రిబాయి పూలే విగ్రహం పెట్టాలని కోరారు. నివాళులర్పించిన వారిలో తాటికొండ నరసింహారావు, ఈమని ఉమా మహేశ్వరరావు, పట్టికూటి సాంబయ్య, పెనుమాక రమాదేవి, లింగాల వెంకట సాయి యాదవ్, గుంటూరు నరసింహారావు, వీరవల్లి శ్రీనివాసరావు, వలివేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌కు 14 రోజులు రిమాండ్

విశాలాంధ్ర-మంగళగిరి : మాజీ ముఖ్యమంత్రి జగన్ సతీమణి భారతి రెడ్డి దూషించిన కేసులో చేబ్రోలు కిరణ్‌పై మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విధితమే. శుక్రవారం మంగళగిరి కోర్టులో చేబ్రోలు కిరణ్‌ను హాజరుపరిచారు. మంగళగిరి న్యాయమూర్తి కేసు పూర్వపరాలు పరిశీలించి 14 రోజులు రిమాండ్ విధించారు. కిరణ్‌పై 111 సెక్షన్ పెట్టడంపై న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం చేబ్రోలు కిరణ్‌ను రిమాండ్ నిమిత్తం గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

బీసీలకు 52 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జనాభా ప్రాతిపదికన సగానికి పైగా ఉన్న బీసీ కులాల వారికి విద్య, వైద్య మరియు అన్ని రంగాలలో 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ జోనల్ ఇంచార్జి ఆర్ జె మల్లికల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద సామాజిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతీ రావ్ పూలే 199వ జయంతిని నిర్వహించి, తదుపరి బీసీ జనాభా ప్రకారం రాజ్యాధికారం దిశగా ఆయా కులాలకు 52శాతం రిజర్వేషన్ అమలు చేయాలని 'బీసీ సమర భేరి' నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగ ఫలాలు అనుభవించేలా బీసీలను చైతన్య పరచడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తక్షణమే గతంలో జరిపిన కులగణన లెక్కలు ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావు, బీసీ సంఘాలు నాయకులు బీవీ రమణయ్య, ఉగ్గం సాంబశివ రావు, సాధం సత్యనారాయణ, తోట కోటేశ్వరరావు, జూపూడి శ్రీనివాసరావు, తాటికొండ నరసింహారావు, చీరతానగండ్ల వాసు, భగతసింగ్, నల్లపు నీలాంబరం, కమలాకుమారి, సముద్రాల కోటేశ్వరరావు, బీఎస్పీ నాయకులు తెనాలి ప్రకాష్, గూడవల్లి మాణికుమారి, శృంగారపాటి బాబురావు, కారుమంచి సునీల్, మన్నెపల్లి శ్యాం, చరబండిరాజు, శ్రీనివాసరావు, రవితేజ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

ఫిలిం క్లబ్ స్వర్ణో త్సవాలపై సమీక్ష

హైదరాబాద్ ఫిలిం క్లబ్ కార్యదర్శి బి హెచ్.యస్.యస్. ప్రకాశ్‌రెడ్డి

విశాలాంధ్ర-తెనాలి : అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల నిర్వహణ ద్వారా ప్రపంచదేశాలలోని ఆకర్షణీయమైన కథలు, మానవ భావోద్వేగాలు, అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు, మానవ సంబంధాలు, జీవితంలో ఎదురయ్యే సంక్లిష్ట సమస్యలను పరిష్కరించుకునే తత్వం, ఆలోచనాత్మక కథనాలు, క్రొత్త సంస్కృతుల అనుభూతులు, ఆయా దేశాల జీవన సంస్కృతుల మేళవింపులను ప్రేక్షకుల హృదయాల దగ్గరకు తీసుకొనివెళ్ళి క్రొత్త రంగుల ప్రపంచాన్ని ఆవిష్కరింపజేసి ముగ్ధులను చేయవచ్చని ఫెడరేషన్ అండ్ ఫిలిం సొసైటీస్ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎఫ్.ఎస్.ఐ) సదరన్ రీజియన్ సెక్రటరీ, హైదరాబాద్ ఫిలిం క్లబ్ కార్యదర్శి బి హెచ్.యస్.యస్. ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఫిలిం క్లబ్ స్వర్ణోత్సవాలు జరుపుకునేందుకు కార్యక్రమాలను ప్రణాళిక రూపొందిచుకునేందుకు వారు శుక్రవారం తెనాలి విచ్చేసి తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ కార్యవర్గ సభ్యులతో సమావేశమయ్యారు. స్వర్ణోత్సవాలలో భాగంగా నిర్వహించ దలచిన షార్ట్ ఫిలిం ఫెస్టివల్, యానిమేషన్ ఫిలిం ఫెస్టివల్, అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌కు సంబంధించిన పలు కార్యక్రమాలపై సమీక్షను నిర్వహించారు. జాతీయస్థాయిలో ముఖ్యమైన అన్ని ఫిలిం సొసైటీల వారిని ఆహ్వానించి ప్రముఖ ప్రొడ్యూసర్లు, దర్శకులు, నటులు, ఇతర సాంకేతిక నిపుణుల సహకారంతో స్వర్ణోత్సవాలు అద్భుతంగా నిర్వహించేందుకు తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ ముందుకు వచ్చి బాధ్యతలను స్వీకరించాలని ప్రకాశ్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ వారు ప్రకాశ్‌రెడ్డిని సత్కరించారు. ఈ సమావేశానికి ఫిలిం సొసైటీ కార్యదర్శి బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

జ్యోతీరావు పూలే జయంతి

విశాలాంధ్ర-తెనాలి : పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం జ్యోతీ రావ్ పూలే జయంతి కార్యక్రమం జరిగింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ బి.శేషన్నలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లర్పించారు. వారు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు పూలే అన్నారు. ఆయన చేసిన త్యాగాలు, సమాజసేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, ఆకుల శ్రీనివాసరావు, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు శివాజీ బొమ్మ సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్ హరేరామ్, శ్రీనివాస్, సూరిబాబు, జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఏకలవ్య విగ్రహావిష్కరణ'

హాజరు కానున్న పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతి రోడ్డు నగరాలు ప్రధాన రహదారి రాఘూర్ రైస్ మిల్లు ఎదురుగా ఏకలవ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం జై ఏకలవ్య అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రధాన నిర్వాహకులు మేడా లక్ష్మయ్య, కావడి శ్రీనివాసరావులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ప్రతిపాదు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, పలువురు ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ఏకలవ్య సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా, నగరంలోని ఎరుకల సామాజిక వర్గ ప్రజలు, ఏకలవ్య అభిమానులు విరివిగా పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

పూలే పోరాటం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-పొన్నూరు : కుల వ్యవస్థ నిర్మూలనపై మహాత్మ జ్యోతిరావు పూలే సాగించిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని పౌర హక్కుల సంఘం నాయకులు డాక్టర్ టి.రాజారావు కొనియాడారు. పొన్నూరు పట్టణంలోని మామిళ్ళపల్లి బస్టాండ్ వద్ద శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కేవీపీఎస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పూలేకు పూలమాల వేసి జోహార్లు అర్పించారు. నేటి సమాజంలో కుల వ్యవస్థపై ఆయన చూపిన బాటలో అణగారిన వర్గాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పూలే, అంబేద్కర్ జయంతిల సందర్భంగా 11వ తేదీ నుంచి 14వ తారీకు వరకు జయంతోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ ఐక్య మహాసభ వ్యవస్థాపకులు మాకాని రమేష్, మానవ హక్కుల వేదిక జీవన్ రాయల్, కెవిపిఎస్ నాయకులు టి.శ్రీనివాస్, కోట కిషోర్, ఎం.కిషోర్, ప్రజా కళాకారులు గుంపుల చిట్టిబాబు, కిషోర్, గంటా రాజేంద్ర, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు నివాళి

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక శాఖాగ్రంథాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు పి.సుభాషిణి, గేరా మోహనరావు, వెంకటేశ్వరరావు, మహేష్, రవి, శ్రీనివాస్, ఆనందరావు, మంజుల, కమల తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-వినుకొండ : సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు అన్నారు. పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో కూటమి నాయకులు జ్యోతిరావు పూలేకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కుల వివక్షత పై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్య అవకాశం కల్పించిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, కూటమి నాయకులు కొనిజేటి నాగ శ్రీను రాయల్, శంకర్రావు శ్రీనివాసరావు, లాయర్ సైదారావు, పివి సురేష్ బాబు, పెమ్మసాని నాగేశ్వరరావు, ముండ్రు సుబ్బారావు, మురళి యాదవ్, రైతు నరేంద్ర, ఆయుబ్‌ఖాన్ పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో...

మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వినుకొండ పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో

ఆయన చిత్ర పటానికి మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో.....

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తహశీల్దారు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శ్రీరాములు , తహశీల్దారు సురేష్ నాయక్, డి. టి మురళి, ఆర్.ఐ శ్రీహరి, మండల ఎడ్యుకేషనల్ అధికారి జప్రుల్లా ఖాన్, మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థపై నిఘా ఉంచాలి

విశాలాంధ్ర - వినుకొండ : ప్రభుత్వ చౌక దుకాణాలు, వంట గ్యాస్ సరఫరా పై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినుకొండ తహసీల్దార్ సురేష్ నాయక్ కోరారు. శుక్రవారం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎండియూ ఆపరేటర్లు, మండల విద్యాశాఖ అధికారి సయ్యద్ జప్రుల్లా, సిడిపిఓ అనురాధ, డిటి. మురళి, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం సరుకులు, వంట గ్యాస్ ఎక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా సరఫరా జరగాలని సూచించారు. ఎంఈఓ జప్రుల్లా మాట్లాడుతూ. వినుకొండ మండలంలో 76 స్కూల్స్ విద్యార్థులకు భోజన వసతి కల్పిస్తున్నట్లు, రూరల్లో 59 స్కూల్స్ టౌన్ లో 17 స్కూల్స్కు భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఐ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీభవానీ శంకరస్వామి కల్యాణం

విశాలాంధ్ర - దాచేపల్లి : శ్రీ శృంగేరీ శారదా పీఠాధీశ్వరులు శ్రీమజ్జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి వారి స్వగ్రామం అలుగుమల్లె పాడులోని శ్రీభవానీ శంకరస్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి శాంతి కల్యాణాన్ని పూజారులు కనుల పండువగా జరిపించారు. భక్తులు, మహిళలు తిలకించారు. గ్రామ ప్రజల భూరి విరాళాలతో మహా అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ వార్షికోత్సవంలో పల్నాడు ప్రాంతానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉమ్రా యాత్రికులకు వీడ్కోలు

విశాలాంధ్ర - దాచే పల్లి : నెల్లూరు జిల్లా నుంచి ఉమ్రా యాత్ర కు పయనమైన 50కు పైగా ముస్లిం కుటుంబాలకు శుక్రవారం దాచేప ల్లిలో ఘనంగా వీడ్కోలు పలికారు. సౌదీ అరేబియాలోని మక్కా, మదీనా ప్రాంతాలను సందర్శించడానికి 15 రోజుల పాటు వారంతా ఉమ్రా యాత్రకు బయలుదేరారు. దీనిలో భాగంగానే దాచేపల్లి గ్రామీణ మండలం గామాలపాడులోని మహమ్మదీయ మసీదుకు వచ్చారు. అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మౌలానా ముస్తఫా ఆధ్వర్యంలో వారందరినీ తొలుత ఆత్మీయ అలింగనంతో స్వాగతం పలికారు. నమాజు అనంతరం అందరూ క్షేమంగా వెళ్లి తిరిగి రావాలని కోరుకుంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-యడ్ల పాడు: యడ్లపాడు మాజీ సర్పంచ్ పోపూరి వెంకట్రావు (86) స్వగృహంలో శుక్రవారం కన్నుమూశారు. గ్రామంలో పలువురు విచారం వ్యక్తం చేశారు. 1967–71 మధ్య ఆయన గ్రామ సర్పంచ్ గా పని చేశారు. అంతకు ముందు రెండు పర్యాయాలు యడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా పని చేశారు. గ్రామంలోని లక్ష్మీటాకీస్ సినిమా థియేటర్ భాగస్వామిగా వ్యవహరించారు.నీతి, నిజాయితీలకు మారుపేరుగా నిలిచిన ఈయన సమాజానికి మార్గదర్శకుడుగా పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు భార్య వెంకటరత్నం, కుమారులు బ్రహ్మానందం, వెంకటేశ్వర్లు (చిన్నా), కోడళ్లు రాజేశ్వరి, సృజన, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యులు గ్రామంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నిర్వహిస్తున్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: మహిళ ఆర్థికంగా స్వతంత్రంగా మారితే, ఆ కుటుంబం వెలుగులోకి వస్తుందని, అలాంటి లక్షల కుటుంబాలకు వెలుగులు నింపుతున్నాయి మహిళా పొదుపు సహకార సంఘాలు అని జిల్లా సహకార శాఖ అధికారి ఎం వెంకట రమణ అన్నారు. కోటప్పకొండలోని జిల్లా సమాఖ్య సమావేశంలో అధ్యక్షురాలు కోయ రజని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా వెంకట రమణ, జిల్లా సహకార శాఖ ఆడిట్ అధికారి డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా ఆర్థిక స్వావలంబనలో మహిళల పాత్ర, పొదుపు సంఘాలపై జరిగిన జిల్లా స్థాయి సెమినార్‌లో జిల్లా సహకార శాఖ అధికారి మాట్లాడుతూ చిన్నపాటి పొదుపులతో ప్రారంభమయ్యే ఈ సంఘాలు, ఆర్థికంగా వెనుకబడి ఉన్న మహిళలకు భవిష్యత్తుపై ఆశను నింపుతున్నాయని చెప్పారు. జిల్లా సమాఖ్య ప్రతినిధులు, డిపిఎం హనుమా నాయక్, ఏపిఎంలు జగజ్జీవన్, భరత్, స్త్రీ నిధి ఏ జి ఎం చిన్న బుల్లయ్య, ఎల్ సి నాగుల్ మీరావలి, జిల్లా సమాఖ్య అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

విశాలాంధ్ర - వినుకొండ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పురపాలక సంఘం కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌కు ఘనంగా సన్మానించారు. స్టేట్ బెస్ట్ మొదటి కమిషనర్ స్థానంలో 94.7 ప్రాపర్టీ టాక్స్ వసూలు చేసిన సందర్భంగా వారికి క్యాష్ ప్రైస్ అందుకున్న సందర్భంగా ఈ సన్మానం జరిగింది. వారికి స్వామి వారి ఆశీర్వాదం ఆలయ అర్చక స్వాములతో ఆశీర్వచనం చేశారు. ఆలయ నిత్య అన్నదాన సేవకులు జాజులమాల్యాద్రి మాట్లాడుతూ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు గ్రీన్ వినుకొండగా పట్టణాన్ని తీర్చిదిద్దుతున్నారని అభినందించారు. ఆలయ గౌరవ సేవకులు కను వాల వెంకటేశ్వర్లు, అనుముల శివకు మార్, ఏటు కూరి కృష్ణవేణి, పిడతల రమాదేవి, అనుముల తారక్, నెమలి పూరి పిచ్చయ్య పాల్గొన్నారు.

పూలే గొప్ప సంఘ సంస్కర్త

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) జీవీ సంతోష్ , అదనపు ఎస్పీ వి సత్తి రాజు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం మరియు కుల వ్యవస్థను నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనదని కొనియాడారు. ఆయన జీవితం , ఆదర్శాలు నేటికీ ఎంతో మందికి స్ఫూర్తినిస్తున్నాయని వెల్లడించారు.

పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో శుక్రవారం బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం నాయకులు జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు మాట్లాడుతూ బిసి, అణగారిన, అట్టడుగు వర్గాల ప్రజల కొరకు, దళితుల అభ్యుదయం కొరకు దేశంలో పాటుపడిన తొలి వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ దేశంలో తొలిసారిగా మహాత్మా అనే పేరుతో పిలవబడిన తొలి వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. అటువంటి మహనీయుడికి "భారతరత్న" ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మండల నాయకులు కోనేటి నరసింహారావు, ముక్కడాల వెంకటేశ్వరరావు, జమ్ములమడుగు హనుమయ్య, గుంజి పేరయ్య, కంభంపాటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - వినుకొండ : నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని డిపోల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా శుక్రవారం వినుకొండ డిపో గ్యారేజీ గేటు ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి డిపో గౌరవ అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కమిటీ చైర్మన్ పివిఎస్.ఆర్ మూర్తి మాట్లాడుతూ. ఆర్టీసీలో చాలామంది ఉద్యోగులు 50 ఏళ్ల పైబడిన వారని వారికి సరైన వైద్యం అందడం లేదని, పెండింగ్ డీఏలు ఇంతవరకు చెల్లించలేదని, రిటైర్డ్ ఉద్యోగులకు సూపర్ లగ్జరీలో ప్రయాణం అనుమతించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భత్యం పెంచాలని, 1/2019 సర్క్యులర్ అమలు పరచాలని, అక్రమ సస్పెన్షన్లు, అక్రమ పనిష్మెంట్లు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించని యెడల అవసరమైతే సమ్మెకు దిగుతామని డిపో అధ్యక్షులు సౌభాగ్యరాజు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వి.ఎస్.పి నాయక్, ముప్పాళ్ళ శ్రీను, వైవి ఆంజనేయులు, కె.ఆ దెయ్య, హరిహర బాబు, కటారి, డివిస్, శేషగిరి ,గ్యాస్ వలి ,ఎం.కే , జి ఎన్ రావు,కె. ఎస్.ఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తత్వవేత్త జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర- దుర్గి: తత్వవేత్త నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ కొనియాడారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన 199వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి తహశీల్దార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల సర్వేయర్ రఘపతి, డిప్యూటీ తహశీల్దార్ నిర్మల,ఇన్చార్జ్ ఆర్. ఐ.యస్ కోటేశ్వరరావు, విఆర్వోలు గోపాల్ రెడ్డి, డేటా ఎంట్రీ ఆపరేటర్ యం.అనిల్ శాస్త్రి,కార్యాలయ సిబ్బంది, విఆర్ఏలు, ఆఫీస్ సబార్డినేటర్ సోమ్లా నాయక్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయం నందు మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం జరిపారు. పూలే చిత్రపటానికి ఎంపీపీ షేక్ జబీన్,మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారినవర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె.జవహర్లాల్ నెహ్రూ, పరిపాలనాధికారి చంద్రమోహన్,దేశం పార్టీ నాయకులు వల్లూరు నరసింహారావు,షేక్ సాదిక్, సలాలుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు. దుగ్గిరాల్లోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో పూలే జయంతిని జరిపారు.పూలే చిత్ర పటానికి హెచ్ ఎం ఎస్.శోభాదేవి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోకు సత్కారం

దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో ఇఓపిఆర్డిగా పని చేస్తున్న కె.జవహర్లాల్ నెహ్రూను కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువాలు పూల మాలతో సత్కరించారు. ఎంపీపీ షేక్ జబీన్, ఎంపీడీవో శ్రీనివాసరావు,ఏవో చంద్రమోహన్‌లు అభినందించారు.

మహిళా విద్యా వ్యాప్తికి పూలే కృషి

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పట్టణ తెదేపా కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలో తొలి బాలికా పాఠశాలను ప్రారంభించి మహిళల విద్య కోసం పాటుపడిన గొప్ప సంస్కర్త అని సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని గుర్తుచేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పాండు రంగ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమంలో పార్టీ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, పిల్లి చెన్నారావు, సుతారు మల్లేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు ఇప్పించండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కరోనా కారణంగా చనిపోయిన ఉపాధ్యాయుల పిల్లలు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేకుండా ఉన్నారని, అటువంటి వారికి వారి వారి అర్హతలు మేరకు కారుణ్య నియామకాలు ఇప్పించాలని కోరుతూ ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సీఈఓను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జడ్పీ పీఎఫ్ ఖాతాలలో చాలా వరకు ఉపాధ్యాయులకు వారి వారి జీతాల నుంచి మినహాయింపబడిన పీఎఫ్ అమౌంటు చాలా వరకు వారి వారి ఖాతాలలో నమోదు చేయలేదని, ఆ విధంగా పెండింగ్ ఉన్నటువంటి పీఎఫ్ ఖాతాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు, పీఎఫ్ క్లోజర్లను, పీఎఫ్ లోన్లు పెట్టిన ఉపాధ్యాయులకు వాటిని తగు మొత్తంలో అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన జడ్పీ సీఈఓ ఆయా అంశాలను పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఎస్టీయూ స్టేట్ కౌన్సిలర్స్ కమతం శ్రీనివాస రావు, ఎస్‌కే బాజీ, తుళ్లూరు మండలం అధ్యక్షులు దిబ్బయ్య, నాయకులు సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహనీయుడు పూలే

విశాలాంధ్ర-తాడేపల్లి : సామాజిక సంస్కరణ లకు నాంది పలికిన మహనీయుడు మహా త్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. శుక్రవారం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి క్యాంపు కార్యాలయంలో నివాళులర్పించారు.

ఐక్యంగా పోరాడుదాం

- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిద్దాం
- నేడు సీపీఐ ఆధ్వర్యంలో సవరణ చట్టాన్ని తగులబెడదాం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల పిలుపు

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దుర్మా ర్గంగా చేసిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరే కంగా ఐక్యంగా పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సంఘాలు ఆధ్వర్యంలో గుంటూరు భారీ నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తులపై కార్పొరేట్‌ల కన్ను పడిందని, వాటిని దోచుకునేందుకే దుర్మార్గంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పాస్ చేశారని అన్నారు. బోర్డులో ముస్లిమేతరులు కూడా ఉండవచ్చనే నిబంధన దుర్మార్గమని అన్నారు. ముస్లిం సామాజిక వర్గాన్ని తీవ్ర క్షోభకు గురిచేసి వీధుల్లోకి తెచ్చిన దుర్మార్గుడు మోదీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బిల్లును కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం ఆది నుంచి వ్యతిరేకిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. దీనిలో భాగంగా సవరణ బిల్లు రద్దు చేయాలని కోరుతూ సీపీఐ జాతీయ సమితి ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 12న ఉదయం 10 గంటలకు గుంటూరు మల్లయ్య లింగం భవన్ నుంచి మాయాబజార్ వరకు నిరసన ప్రదర్శన చేసి అక్కడ సవరణ బిల్లును తగులపెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, కార్యదర్శి వర్గ సభ్యులు అజిజ్ పాషా హాజరుకానున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, షేక్ వలి, మేడా హనుమంతరావు, రావుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్యకు పూలే కృషి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సాంఘీక దురాచారాలు రూపుమాపడానికి, మహిళా విద్యకు మహాత్మ జ్యోతిభా పూలే ఎనలేని కృషి చేశారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పూలే జయంతోత్సవంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, శాసన సభ్యులు గళ్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, నగరపాలక సంస్థ ఇన్చార్జి మేయరు సజీలా, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ కే మయూరితో కలసి పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు 400 మంది లబ్ధిదారులకు సబ్సిడీతో మంజూరు చేసిన రుణాలు రూ.13,08,00,000 చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **ARUMOOLLA PADMAVATHI (New Name), W/o MADANA NAGI REDDY**, Previously called as **MADANA PADMAVATHI (Old Name)**, Resident of D.No. 3-56, Rama Temple Street, Gorantla, Guntur, Guntur District, Andhra Pradesh-522034. Now Changed my name from **MADANA PADMAVATHI (Old Name)** to **ARUMOOLLA PADMAVATHI (New Name)**. Henceforth I will be called as **ARUMOOLLA PADMAVATHI** for all purposes.

CHANGE OF NAME

I, **Talluri Masthan** Father of **TALLURI SAMEERA (New Name)** previously called **TALLURI YESTHERU RANI (Old Name)**, aged about 17 years, D/o. Talluri Masthan, R/o.Door No.1-130, Merikapudi Village, Phirangipuram Mandal, Guntur District-522549, Andhra Pradesh, India. Hereafter my daughter name is known as **TALLURI SAMEERA** (New Name), D/o. Talluri Masthan.

CHANGE OF NAME

I, **KOTA SWARAJYA LAKSHMI** (New Name) W/o. **Kota Sai Mohan Das**, Resident of Flat No:B 206, ABC Water View Apartment, Annapurna Nagar, Beside Sri Chaitanya Hostal Campus, Gorantla, Guntur, Guntur District, Andhra Pradesh - 522034. Now changed my name From **KOTA SWARAJ LAXMI** (Old Name) to **KOTA SWARAJYA LAKSHMI** (New Name). Hence forth I will be called as **KOTA SWARAJYA LAKSHMI** (New Name) for all purpose.

CHILAKALURIPET MUNICIPALITY

ROC.No : 370/Works/2022/E1 Date : 11-4-2025

E-Procurement Notice

I
1. **Number of Works 7** : **(Recall-7)**
2. **Estimate Contract Value** : **Rs. 25,68,689/-**
3. **Name of Work :** Transportation of drinking water through hired tankers, repairs to push carts, and repair of pot holes and BT patch works at various splaces in Chilakaluripet Municipality.
4. Bid Document Download Start Date : **12-04-2025 11.00 AM**
5. Last date and time for receipt of Bids : **19-04-2025 4.00 PM**
6. Opening date and time : **19-04-2025 4.30 PM**
7. **Name and Address of the Office** : **Sri.P.Srihari Babu,** Commissioner, Chilakaluripet Municipality Ph : 08647- 253994. 9849906585

For other details visit https:\tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్..... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్..... స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner
Chilakaluripet Municipality

LOSS OF CERTIFICATE

I, **REZAWADA TEJASWINI** D/o. **Kondala Rao,** R/o. D.No.1-36-71/A, Nayabrahmin Colony, 3rd Line, Guntur - 522002, Andhra Pradesh. I lost my SSC (APOSS) Certificate bearing Hall Ticket No: 1506020044-1, Admn No: 14060302147 (Pass: April - 2015) while I was traveling from my Vijayawada to my house on **05-04-2025**. If anybody finds it, please inform me through cont: **99491 58918.**

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

ఓ.ఎస్.నెం.70/2024

బిట్వీన్ :
ధీకొండ రాజ్యలక్ష్మి - **వాది**
మరియు
ధీకొండ జానమ్మ & 3 వగైరాలు - ప్రతివాదులు
టు:
D2: ధీకొండ జయశ్రీ, W/o. లేటు రామమోహన్‌రావు @DAR మోహన్‌రావు, హిందు, వయస్సు 39 సం॥రాలు.
D3: ధీకొండ అచ్యుత్, S/o. లేటు రామమోహన్‌రావు @DAR మోహన్‌రావు, హిందు, వయస్సు 9 సం॥రాలు.
D4: ధీకొండ శ్రీ లిఖిత, D/o. లేటు రామమోహన రావు @DAR మోహన్‌రావు, హిందు, వయస్సు 7 సం॥రాలు.
(D3&D4) ఇద్దరు మైనర్లు, వాళ్ళ తల్లి రెండవ ప్రతివాది వాళ్ళకు న్యాచులర్ గార్డియన్ పేరు ధీకొండ జయశ్రీ.
R/o. D2 to D4 అందరు నాయుడుగారి వీధి, వాటర్ ప్లాంట్, హెబ్రన్ మందిరం దగ్గర, నారాయణపురం, నడికుడి పోస్ట్, దాచేపల్లి మండలం, పల్నాడుజిల్లా. ఫోన్ నెం. 9160267264.

ఈ దావాలో ప్రతివాదులు (D2 to D4) ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినప్పటికిన్నీ ప్రతివాదులు (D2 to D4) దావా సమన్లును దురుద్దేశ్యపూర్వకంగా తీసుకొనక తిరిగి పంపుచున్నందు వలన ప్రతివాదులకి (D2 to D4)కి దావా సమన్లు ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసిన ప్రతివాదులు (D2 to D4) వారి హాజరు నిమిత్తం ఈ దావాను **తేది : 21-4-25**నకు వాయిదా వేసినారు. కావున మీరు ఆ తేదీన **ఉదయం 10-30గం॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగాగానీ, వకీలుద్వారా గానీ హాజరై పై దావాలో మీ ఆక్షేపణలను తెలియజేయగలరు. లేనియెడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

మాదాసు వెంకటేశ్వరరావు,
ఎం.ఎ., ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్, పిడుగురాళ్ళ-522413.
సెల్ : 9908464246

బహిరంగ ప్రకటన

మా క్లయింటు గుంటూరు జిల్లా, ఇంటూరు గ్రామం, డోరు.నెం.12-91రు కాపురస్తులు కొఠికి నారాయణరావు గారి కుమారుడు కొఠికి వెంకటేశ్వరరావు గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయడ మేమనగా, ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మాక్లయింటు మర్రి భార్గవి గారి వద్ద కొనుగోలుచేసి విక్రయదస్తావేజు నెం. 9344/2013రుగా రిజిష్టరు చేయించుకొని తన అవిచ్ఛిన్న స్వాధీన అనుభవాలలో అనుభవించుచూ సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు తీసుకొని మాక్లయింటు పాతగుంటూరు ప్రాంతంలో జిరాక్స్ తీయించుకొని తిరిగి ఇంటికి బయలుదేరిన సమయంలో ఒరిజినల్ దస్తావేజు నెం.9344/2013రు మరియు దానికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.3398/2012 మరియు 185/2011రు ఎక్కడో పడిపోయినది. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు నెం.9344/2013రు, లింకు దస్తావేజు నెం.3398/2012 మరియు 185/2011 ఎవ్వరికైన దొరికిన ఎడల క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

షెడ్యూలు:గుంటూరు డి॥&సబ్ డి॥ యిలాకా గుంటూరు కొత్త మున్సిపల్ లిమిట్స్‌లో చేరిన గుంటూరు గ్రామ డి.నెం.938/ఎ, 938/బిరు వెరశి య.1.18 శెంట్ల భూమిలో వేయబడిన ప్లాట్లలో నాకు హక్కు కలిగిన నెం.14రు ప్లాటు చ.గ.157 1/2ల స్థలములో సగభాగం ఉత్తరపుదరి యీ రోజున మీకు నేను విక్రయించి స్వాధీనపర్చిన చ.గ. 78 1/4లు స్థలమునకు **హద్దులు:తూర్పు:** అ.25లు వెడల్పు గల రోడ్డు హద్దు,11-3లు,**దక్షిణం:**ఈ రోజున నేను కొఠికి కృష్ణవేణి గారికి విక్రయించిన యీ నెంబరు ప్లాటులో దక్షిణపు దరి స్థలం హద్దు, అ.63లు,**పడమర:** గంగుల బాలయోగి గారి భూమి హద్దు,అ.11-3లు,**ఉత్తరం:**బత్తుల నాంచారయ్య గారి నెం.13రు ప్లాటు స్థలం హద్దు, అ.63-లు. ఈ హద్దుల మధ్య చ.గ.78 1/4లు లేక చ.మీ.65.42ర్లు ఖాళీ నివేశన స్థలం.

గోవిందరాజు శాయికృష్ణ శ్రీనివాస్,
తిరుమలశెట్టి విజయ్ మోహన్,
రామిశెట్టి రాజు, అడ్వకేట్స్
డోర్.నెం.5-50-88, 5/13 బ్రాడీపేట, గుంటూరు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు, నగరాలు సెంటర్, మునుస్వామి నగర్, పట్టాభి సీతారాం నగర్, 2/4వ లైను, డోరు నెం.11-774/5రు కాపురస్తులు షేక్ అల్లి సాహెబ్ గారి కుమారుడు షేక్ అయూబ్ వురఫ్ మొహమ్మద్ అయూబ్ (సెల్: 88853 63666) అను నేను తెలియజేయునది- నా పేరిటకు గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం. 8390/2002 ఒరిజినల్‌ను ఒక కవరులో పెట్టుకుని ది.02-04-2025న నా ఇంటి వద్ద నుండి ఇన్నర్ రింగురోడ్డు, ఫేజ్-2, ఆర్.టి.ఓ. ఆఫీసు వద్ద జిరాక్సు షాపు ఏరియా టూ వీలర్‌పై వెళ్ళుచుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

లింకు దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, తాడేపల్లి(మం),ఆశ్రమం రోడ్డు, సి.యస్.ఆర్. కళ్యాణ మండపం వద్ద, అమరావతి ఐకాన్ అపార్ట్మెంట్, డోరు నెం.డి-506రు కాపురస్తులు షేక్ మహబూబ్ సుభాని గారి కుమారుడు షేక్ బాజీ జాన్ సైదా (సెల్: 9849228176) అను నేను తెలియజేయునది, నా పేరిటకు నల్లపాడు ఎస్.ఆర్.ఓ.లో రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం.173/2006నకు లింకు దస్తావేజు అయినటువంటి గుంటూరు ఎస్ఆర్ఈ, 4వ పుస్తకం నందు రిజిష్టరు కాబడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం.637/1987 ఒరిజినల్ను ఒక కవరులో పెట్టుకుని ది.02-04-2025న గుంటూరు ఆర్టీసి బస్టాండులో బస్సు కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఎక్కడో చేజారి పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు గుంటూరు జిల్లా, ములుకుదురు గ్రామం, డోరు నెం.5-1/1రు కాపురుస్తులు లేటు కొఠికి రామలక్ష్మయ్య గారి భార్య కొఠికి కృష్ణవేణి గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయడ మేమనగా, ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మా క్లయింటు మర్రి భార్గవి గారి వద్ద కొనుగోలుచేసి విక్రయదస్తావేజు నెం.9345/2013 రుగా రిజిష్టరు చేయించుకొని తన అవిచ్ఛిన్న స్వాధీన అనుభవాలలో అనుభవించుచూ సదరుఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు తీసుకొని మాక్లయింటు పాత గుంటూరు ప్రాంతంలో జిరాక్స్ తీయించుకొని తిరిగి ఇంటికి బయలుదేరిన సమయంలో ఒరిజినల్ దస్తావేజు నెం.9345/2013రు ఎక్కడో పడిపోయినది. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు నెం. 9345/2013రు ఎవ్వరికైన దొరికిన ఎడల క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

షెడ్యూలు:గుంటూరు డి॥&సబ్.డి॥ యిలాకా గుంటూరు కొత్త మున్సిపల్ లిమిట్స్‌లో చేరిన గుంటూరు గ్రామ డి.నెం.938/ఎ, 938/బిరు వెరశి య. 1.18శెంట్ల భూమిలోవేయబడిన ప్లాట్లలో నాకు హక్కు కలిగిన నెం.14రు ప్లాటు చ.గ.157 1/2ల స్థలములో సగభాగం దక్షిణపుదరి యీ రోజున మీకు నేను విక్రయించి స్వాధీనపర్చిన చ.గ.78 1/4లు స్థలమునకు **హద్దులు:తూర్పు:**అ.25లు వెడల్పుగల రోడ్డుహద్దు,అ.11-3లు,**దక్షిణం:**ఉప్పు అంకమరాజుగారి నెం.15రు ప్లాటు లో ఉత్తరపుదరి స్థలము,అ.63లు,**పడమర:**గంగుల బాలయోగి గారి భూమి హద్దు, అ.11-3 లు, **ఉత్తరం:**ఈరోజు నేను కొఠికి వెంకటేశ్వరరావు గారికి విక్రయించిన యీ నెంబరు ప్లాటులో ఉత్తరపు దరి స్థలంహద్దు, అ.63లు.ఈ హద్దుల మధ్య చ.గ. 78 1/4లు లేక చ.మీ.65.42ర్లు ఖాళీ నివేశన స్థలం.

గోవిందరాజు శాయికృష్ణ శ్రీనివాస్,
తిరుమలశెట్టి విజయ్ మోహన్,
రామిశెట్టి రాజు, అడ్వకేట్స్
డోర్.నెం.5-50-88, 5/13 బ్రాడీపేట, గుంటూరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీ కామినేని నాగ సాయి రవి కిషోర్, S/o.శ్రీ కామినేని హనుమంతరావు, R/o.D.No.67-8-5/A, వెటర్నరీ హాస్పిటల్ దగ్గర, దర్శిపేట, ఆంధ్రప్రదేశ్, మంగళగిరిలోని ఒక జిరాక్స్ సెంటర్‌లో కాపీ చేస్తున్నప్పుడు వారి అసలు లింక్ డాక్యుమెంట్లను పోగొట్టుకున్నారని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఆస్తి ఓపెన్ ప్లాట్ నెం.229, ఇది 133.33 చదరపు గజాలు లేదా 111.48 చదరపు మీటర్లు, సర్వే నెం.99/3,100,112,104/1,104/2, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా, పోతవరపాడు గ్రామంలో ఉంది, దీని **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.230, **దక్షిణం:** ప్లాట్ నెం.228, **తూర్పు:** ప్లాట్ నెం.అ.40లు రోడ్డు, **పశ్చిమం:** ఇతర ఆస్తితో కాంపౌండ్ వాల్ మరియు ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు హక్కుదారులకు తెలియజేయడం ద్వారా, షెడ్యూల్ చేయబడిన ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ సేల్ డీడ్స్ డాక్యుమెంట్ నెం.1763/2014, తేదీ.27.09.2014, గుణదల సబ్ రిజిస్ట్రార్, NTR జిల్లా, తప్పిపోయినట్లు/కోల్పోయాయని మరియు ఆస్తి ఓపెన్ ప్లాట్ నెం.21కి సంబంధించినది, ఇది సర్వే నెం. 99/3,100,112,104/1,104/2లో చ.గ.128లు లేదా చ.మీ.107.02లు,ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా, పోతావరపాడు గ్రామంలో ఉంది, దీని **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.21లో భాగం, **దక్షిణం:**ఇతర ఆస్తితో కాంపౌండ్ వాల్, **తూర్పు:** ఇతర ఆస్తితో కాంపౌండ్ వాల్, **పశ్చిమం:** అ.40లురోడ్డు, మరియు ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు హక్కుదారులకు తెలియజేయడం ద్వారా ఒరిజినల్ లింక్ సేల్ డీడ్స్ డాక్యుమెంట్. నెం.7760/2014, తేదీ.27.09.2014, గుణదల సబ్ రిజిస్ట్రార్, ఎన్టీఆర్ జిల్లా, మరియు రిజిస్టర్ చేయబడిన రెండు పత్రాలు తప్పిపోయాయి/పోగొట్టుకున్నాయి మరియు కనుగొనబడలేదు.ఏదైనా వ్యక్తి/క్లెయిమ్‌దారులు దానిని స్వాధీనం చేసుకున్నట్లయితే 7 రోజుల్లోపు మాకు తిరిగి ఇవ్వవచ్చు, లేకుంటే ఆస్తి భారం నుండి విముక్తి పొందిందని భావించబడుతుంది మరియు ఆ ఆస్తిపై ఎవరికీ ఎటువంటి క్లెయిమ్, ఆసక్తి లేదా డిమాండ్ లేదని పరిగణించబడుతుంది.

KASU VENKATA REDDY, Advocate,
C/o.Door. No. 6-14-13, 14/3,Arundelpet,
Guntur-522002. Ph:9346983822.

పల్లెనిద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: పాలపాడులో గ్రామంలో గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వారి సతీమణి చదలవాడ సుధా రాజేశ్వరి, రాష్ట్ర గ్రంథాలయల సంస్థల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ కూటమి పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటికి కలియతిరుగుతూ గ్రామస్తుల యోగక్షేమాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు కూటమి పార్టీ నాయకులు పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా కాలువలలో పూడికని తీశారు. గ్రామస్తులనుండి వినతి పత్రాలను అందుకున్నారు. టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు గ్రామస్తులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర - దాచేపల్లి : పల్నాడు బలహీన వర్గాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నారాయణపురంలో మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సభకు కౌన్సిలర్ షేక్ షరీఫ్ అధ్యక్షత వహించారు. అదేవిధంగా నారాయణపురంలోని టీడీపీ, వైసీపీ కార్యాలయాల్లో కూడా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

బకాయిలు చెల్లించి రాయితీలు పొందండి

విశాలాంధ్ర- గురజాల: నగర పంచాయతీ పరిధి లో 2025-26 ఆర్థిక సంవత్సరంకు ఆస్తి పన్నుకు 5 శాతం, పన్ను బకాయిలకు 50 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించిందని కమీషనర్ వై వి ఎల్. శివన్నారాయణ రావు తెలిపారు. పన్ను రాయితీని ఏప్రిల్ 30 వరకు పొడిగింపు జరిగిందన్నారు. నగర పంచాయతీ పరిధి పన్ను బకాయి దారులు, చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రతిరోజు ఉదయం 9 నుండి రాత్రి 8 వరకు కౌంటర్లు పనిచేస్తాయి అన్నారు. సెలవు రోజులలో చెల్లింపు ఉంటుందన్నారు.

దాడి చేసిన నిందితులపై కేసు

విశాలాంధ్ర - దాచేపల్లి : తక్కెళ్ళపాడు గ్రామంలో కిచ్చంశెట్టి పకీరయ్యపై శుక్రవారం ఇద్దరు వ్యక్తులు దాడి చేసి గాయ పర్చారు. వివిధ కారణాలతో ఊర్లోని కూడలి ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ సంఘటనపై పకీరయ్య పోలీసులకు ఇద్దరు నిందితులపై ఫిర్యాదు చేశారు. దాంతో నిందితులు రమణ, అంకారావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు చెప్పారు.

సామాజిక సంఘ సంస్కర్త పూలే: మారుతి

విశాలాంధ్ర - వినుకొండ : మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సంఘ సంస్కర్త అని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా సీపీఐ వినుకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శివయ్య స్తూపం సెంటర్‌లో ఆయన చిత్రపటానికి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన పూలే బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా ఆయన అనేక అవమానాలు ఎదుర్కొన్నారన్నారు. చివరకు జ్యోతిరావు పూలేను శూద్రుడని స్నేహితుల పెళ్లిళ్లకు కూడా రాకుండా బహిష్కరణలను సైతం ఆయన ఎదుర్కొన్నారని అన్నారు. మహిళలు తీవ్రమైన ప్రతికూల పరిస్థితుల్లో ఉన్నారని గ్రహించి ఈ వర్గాలకు విద్య, విముక్తి సామాజిక న్యాయం చాలా ముఖ్యమైనదని ఆయన గ్రహించి వారి ప్రయోజనం కోసం తన భార్య సావిత్రి బాయికి చదవడం. వ్రాయడం నేర్పించారని ఆ జంట పూణేలో మొదటి స్వదేశీ బాలికల పాఠశాలను ప్రారంభించారని అన్నారు. వితంతువుల పునర్వివాహాన్ని ఆయన సమర్థించారు. మహాత్మ పూలే, సావిత్రిబాయి లాంటి సంఘసంస్కర్తలు అభ్యుదయవాదులు ఎందరో త్యాగ ధనుల ఆశయాలను ముందుకు తీసు కుని వెళ్లవలసి ఉందని తెలుపుతూ మహాత్మ పూలేకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, రాయబారం వందనం, సోమవరపు దావీదు, మల్లవరపు రవి,కొప్పరపు మల్లికార్జున, షేక్ మస్తాన్, దారి వేముల మరియ బాబు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, షేక్ కరీం, సుభాని,షేక్ ఖాసిం, సయ్యద్ నాగూర్, మేడ వీరయ్య, గురువులు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంఘ సంస్కరణలకు పూలే శ్రీకారం

విశాలాంధ్ర-నరసరావుపేట: సంఘ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ,సమాజం కోసం కష్ట పడిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ .పి.అరుణ బాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని పి.జి.ఆర్.యస్ సమావేశ మందిరములో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతీ రావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబుతో కలసి మహాత్మా జ్యోతీ రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతీ రావు పూలే జీవిత చరిత్ర, పోరాటాలు, లక్ష్యాలు అందరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమ అనంతరం లబ్ది దారులకు మెగా చెక్కును అందచేసారు. ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి మురళి, రెవిన్యూ డివిజనల్ అధికారి మధులత, వెనుకబడిన తరగతుల శాఖాధికారి శివ నాగేశ్వర రావు, వివిధ సంఘాల నాయకులు మల్లిఖార్జున రావు, చంద్ర శేఖర్, నరసింహ రావు,షేక్ మాబు, శ్రీను. సి. హెచ్ బాలు, నాగ జ్యోతి, పూర్ణ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేయాలి

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల శ్రమను ప్రభుత్వం దోపిడీ చేస్తుందని ఐక్యవేదిక జిల్లా చైర్మన్ సయ్యద్ చాంద్‌బాషా ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో సుమారు ముప్పై సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేసినప్పుడల్లా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పీఆర్సీ అమలు చేసి మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేస్తున్నారని, కానీ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 2020 పీఆర్సీని అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరు మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ)గుంటూరు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం ఇప్పటికైనా ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అందించే విధంగా కృషి చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతన సవరణ కమిటీని రెగ్యులర్ ఉద్యోగులతో పాటు వీరికి కూడా వేతన సవరణ కమిటీని వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జీఈఏ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ హెూషేబాబు, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగర శాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదరత్తయ్య, కోశాధికారి శ్రీనివాస్, నగరశాఖ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, జాన్, తాడికొండ తాలూకా యూనిట్ అధ్యక్షులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జనసేవాదళ్ శిక్షణ

విశాలాంధ్ర- మంగళగిరి : జనసేవాదళ్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు శుక్రవారం రెండవ రోజు కొనసాగాయి. యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని శిక్షణ పొందుతున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలంలోని చిన్నకాకాని గ్రామంలో ఏర్పాటుచేసిన జనసేవాదళ్ శిక్షణ తరగతులకు ఇన్‌స్ట్రక్టర్‌గా నార్ల వెంకటేశ్వరరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, పీఎల్ వెంకటేశ్వరరావు, హేమ శంకర్, మురళీలు వ్యవహరిస్తున్నారు. వీరి శిక్షణలో యువత ఎంతో ఉత్సాహంగా శిక్షణను తీసుకుంటున్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, నాయకులు జె.శంకరరావు, పొదిలి మరియదాసు, కుక్కమల్ల ధను తదితరులు సందర్శించారు.

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-పొన్నూరు : వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా పొన్నూరు పట్టణ అంజుమన్ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం పొన్నూరు పట్టణంలో భారీ ర్యాలీ జరిగింది. వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా పొన్నూరు అంజుమన్ కమిటీ చేపట్టిన నిరసన ర్యాలీకు ముస్లింలు భారీగా తరలివచ్చారు. వీరితో పాటు ప్రజాసంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించి ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ప్రారంభమైన భారీ ర్యాలీ జీబీసీ రోడ్డు, షరాఫ్ బజార్, ఐతికంపాడు రోడ్డు, ఎస్‌పీపీ రోడ్డు మీదుగా తిరిగి ఐలాండ్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం ఐలాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షులు మక్బుల్ బేగ్ మాట్లాడుతూ ముస్లింల ఆస్తుల హక్కులను హరించే వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

17న మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర- అమరావతి: మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు అమరావతిలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు అధ్యక్షతన జరుగుతుందని స్థానిక ఎంపీడీవో పార్వతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల. 17వ తేదీ మధ్యాహ్నం 2:30 కి జరిగే సర్వసభ్య సమావేశానికి మండల పరిధిలోని అభివృద్ధిపై సమీక్షలతో మండల ఉన్నతాధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో పార్వతి కోరారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే: రామారావు

విశాలాంధ్ర-పొన్నూరు : సమాజంలో కుల వివక్షత, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్య అవకాశం కల్పించి సామాజిక అసమానతలు తొలగించిన క్రాంతి రేఖ జ్యోతీరావు పూలే అని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి రామారావు అన్నారు. పొన్నూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతీరావు పూలే 198వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమానికి నందకుమార్ అధ్యక్షత వహించగా ఆరేటి రామారావు మాట్లాడారు. బ్రాహ్మణులు, అగ్రవర్ణాలు తప్ప దళిత, బడుగు, బలహీన వర్గాలు చదువు కోవలసిన అవసరం లేదని అవమాన పరిచిన రోజులలో జ్యోతిరావు పూలే మిగతా వారందరికీ చదువు అవసరమని చదువు చెప్పిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహిళలను గౌరవించవలసిన అవసరం ఉందని గుర్తించి తన భార్యకు విద్య నేర్పి ఒక ఉపాధ్యాయురాలుగా తయారు చేసి తన భార్య చేత పాఠశాల పెట్టించి మహిళలకు విద్య బోధించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. ప్రముఖ గేయ రచయిత ప్రజా నాట్యమండలి నాయకులు దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఒక మంచి సంఘ సంస్కర్త అన్నారు. కార్యక్రమంలో జ్యోతిరావు పూలే ఆయన చేసిన సంఘ సేవ గురించి ప్రజా నాట్యమండలి కళాకారులు పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో జోలాద్రి శివ నాగేశ్వరరావు, ఎం.చిన్నయ్య, టి.చిన్ని, ఆర్.సాయి, బి.పద్మారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పూలేకు సీపీఐ నివాళి

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శాలను, త్యాగాలను స్మరించుకుంటూ యువత ముందడుగు వేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు పిలుపు నిచ్చారు. సీపీఐ దేశ వ్యాప్త ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా 20వ రోజు శుక్రవారం పట్టణంలో ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద విధానాలను అవలంభిస్తూ, ప్రజల్లో అశాంతికి కారణమౌతుందని వెల్లడించారు. మైనార్టీల హక్కులను హరించి వేసే విధంగా వక్ఫ్ చట్టాన్ని తెరమీదకు తెచ్చి లౌకిక వాదానికి పెను ప్రమాదంగా మారారని ఆరోపించారు. కార్పొరేట్లకు దోచి పెడుతూ, పేద, సామాన్య ప్రజలకు కనీసం విద్య,వైద్యాన్ని దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు సీపీఐ దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళనకు పిలుపు నిచ్చిందని వెల్లడించారు. ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సాంసంగ్, ఎస్ కే చిన్న జాను సైదా, చక్రం గౌస్ .లక్ష్మీనారాయణ, శ్రీధర్, రమేష్ పాల్గొన్నారు.

అధునాతన నాయిస్ క్యాన్సిలింగ్, ఏఐ ఆధారిత కాల్ క్లారిటీతో సోనీ ఇండియా లింక్‌బడ్స్ ఫిట్

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): సోనీ ఇండియా లింక్‌బడ్స్ ఫిట్ ఇయర్‌బడ్‌లను విడుదల చేసింది. ఇది అల్ట్రా-కంఫర్టబుల్ ఫిట్, ప్రీమియం సౌండ్, ఇంటెలిజెంట్ నాయిస్ కంట్రోల్‌తో వ్యక్తిగత ఆడియో విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. ఎయిర్ ఫిట్టింగ్ సపోర్టర్లు, మృదువైన ఇయర్‌బడ్ టిప్స్ తో రూపొందించబడిన ఈ ఇయర్‌బడ్‌లు రోజంతా ధరించడానికి సురక్షితమైనవి. ఎయిర్ ఫిట్టింగ్ సపోర్టర్లు, మృదువైన ఇయర్‌బడ్ టిప్స్ ను కలిగి ఉంటుంది. కేవలం 4.9 గ్రాముల బరువుతో సుఖంగా, గాలి పీల్చుకునే ఫిట్‌ను అందిస్తాయి. సోనీ ఇండియా లింక్‌బడ్స్ ఫిట్ రూ. 18,990 ప్రత్యేక ధరకు కొనుగోలు చేయవచ్చు. కాంప్లిమెంటరీగా రూ. 5,990 విలువైన ఎస్ఆర్ఎస్-ఎక్స్బి100 పోర్టబుల్ స్పీకర్‌ను కూడా పొందుతారు. ఈ ఆఫర్ ఈ నెల 7నుండి ప్రారంభమవుతుంది.

కేఎఫ్‌సీ ఇండియా, క్యారీమినాటి కల్ట్ కో-క్రియేషన్‌గా సాసీ పాప్‌కార్న్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కేఎఫ్‌సీ ఇండియా భారతదేశంలోని అతిపెద్ద జెన్‌జీ యూట్యూబర్ క్యారీమినాటితో తొలిసారి భాగస్వామ్యంతో సరికొత్త మెనూను అందుబాటులోకి తీసుకువచ్చింది. అపూర్వమైన ఆవిష్కరణలో క్యారీమినాటి (అకా అజే నగర్) కలిసి కేఎఫ్‌సీ ఇండియా అత్యుత్తమ, ఫింగర్ లికింగ్ చక్కని సాసీ పాప్‌కార్న్‌ను విడుదల చేసింది కేఎఫ్‌సీ కిచెన్‌లలోకి తొలిసారిగా, జెన్‌జీ ఐకాన్ ప్రవేశిస్తోంది. ప్రస్తుతం 67 మిలియన్ల మంది ఫాలోయర్లు ఉన్న క్యారీమినాటి ఉత్పత్తికి తన పేరును మాత్రమే ఇవ్వలేదు. అతను తన ట్రేడ్‌మార్క్ సాసీనెస్, తన సొంత అభిరుచిని కేఎఫ్‌సీ కిచెన్‌లోకి తీసుకువచ్చారు. కేఎఫ్‌సీ మరియు క్యారీమినాటి తాజా విడుదల అన్ని 1200కి పైగా కేఎఫ్‌సీ రెస్టారెంట్లలో డైన్-ఇన్, టేక్‌అవే కోసం అందుబాటులో ఉంది.

శామ్‌సంగ్ నుంచి ఒడిస్సీ గేమింగ్ మానిటర్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ: భారతదేశపు అగ్రగామి వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, ఒడిస్సీ గేమింగ్ మానిటర్ల లేటెస్ట్ లైనప్‌ను ప్రకటించింది. ఇందులో గ్లాసెస్-రహిత 3డి అనుభూతిని అందించే ఒడిస్సీ 3డి, పరిశ్రమలో మొట్టమొదటిసారిగా 4కె 240 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో వచ్చిన ఒడిస్సీ ఓఎల్ఈడీ జీ6, అల్ట్రా-ఇమ్మర్సివ్ అనుభూతిని ఇచ్చే కర్వ్డ్ డిజైన్‌లో ఒడిస్సీ జి9 వంటి అధునాతన మోడళ్లను ప్రవేశపెట్టింది. ఇమ్మర్షన్, అధిక పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో రూపొందించబడిన ఈ మానిటర్లు, గేమర్లు, కంటెంట్ సృష్టికర్తలు, అత్యుత్తమ దృశ్య నమ్మకతను కోరుకునే నిపుణుల అవసరాలను తీర్చేలా రూపొందించబడ్డాయి. కొత్తగా ప్రవేశపెట్టిన 27 అంగుళాల ఒడిస్సీ 3డి మానిటర్, దాని విప్లవాత్మక గ్లాస్-ఫ్రీ 3డి గేమింగ్ అనుభవంతో భారత మార్కెట్‌లో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది.

ఐక్యూ జెడ్10 సిరీస్ లాంచ్

విశాలాంధ్ర-గుంటూరు : హై-పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ, ఐక్యూ జెడ్10, ఐక్యూ జెడ్10ఎక్స్‌తో సహా భారతదేశంలో తన తాజా జెడ్10 సిరీస్ ను విడుదల చేయడం ద్వారా పరిశ్రమ బెంచ్ మార్క్ లను మరోసారి సెట్ చేస్తుంది. అత్యాధునిక పనితీరు, అద్భుతమైన ఆవిష్కరణను అందించడానికి రూపొందింది. శక్తివంతమైన కనెక్టివిటీ, ఇమ్మర్సివ్ ఎంటర్ టైన్‌మెంట్‌తో కళాశాల విద్యార్థుల కోసం ఐక్యూ జెడ్10 సిరీస్ రూపొందింది. ఐక్యూ జెడ్10 ధర 8జీబీ128జీబీ కి రూ. 21,999, 8జీబీ256జీబీకి రూ. 23,999, 12జీబీ256జీబీకి రూ. 25,999, ఏప్రిల్ 16, మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు ఆకర్షణీయమైన స్టెల్లార్ బ్లాక్, గ్లేసియర్ సిల్వర్ కలర్ వేరియంట్లలో అమ్మకానికి అందుబాటులో ఉంటుంది. ఐక్యూ జెడ్10ఎక్స్ 5జీ 6జీబీ128జీబీ వేరియంట్ ధర రూ. 13,499, 8జీబీ128జీబీ వేరియంట్ ధర రూ. 14,999, 8జీబీ256జీబీ వేరియంట్ ధర రూ. 16,499 ఏప్రిల్ 22 మధ్యాహ్నం 12 గంటల నుంచి టైటానియం, అల్ట్రామెరైన్ కలర్ వేరియంట్లలో లభించనుంది.

శాప్ కార్యకలాపాలు మరింత విస్తరణ

- క్రీడల అభివృద్ధే లక్ష్యం
- సమ్మర్ క్యాంపుల నిర్వహణపై సమీక్ష
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కార్యకలాపాలను మరింత విస్తరించి, క్రీడల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అధికారులకు సూచించారు. విజయవాడలోని శాప్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో క్రీడల అభివృద్ధి, సమ్మర్ క్యాంపుల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ, క్రీడా సంఘాలతో సమన్వయం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. స్పోర్ట్స్ ఫెడరేషన్ల క్రీడలను రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, దీనివల్ల అత్యుత్తమ క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. శాప్ తరపున ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా త్వరలో నిర్వహించనున్న సమ్మర్ క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించాలని రవినాయుడు ఆదేశించారు. ఏప్రిల్ 20 నాటికి అన్ని జిల్లాల డీఎస్డీఓలకు సమగ్ర సమాచారం పంపాలని, సర్క్యులర్ జారీ చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయడంతోపాటు, ప్రతి జిల్లాకు ఒక కోచ్‌ను నియమించాలన్నారు. విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకునేలా 26 జిల్లాల విద్యాశాఖ అధికారులకు సర్క్యులర్ పంపాలని ఆదేశించారు. క్రీడాకారులకు నాణ్యమైన క్రీడా సామగ్రి అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని స్పష్టం చేశారు. క్యాంపుల కార్యక్రమాలను క్రీడాయాప్‌లో నిక్షిప్తం చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన క్రీడాయాప్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, క్రీడాకారుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని రవినాయుడు ఆదేశించారు. యాప్‌లో నమోదు కాని అసోసియేషన్ల క్రీడాకారులకు సర్టిఫికెట్ల జారీలో ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. క్రీడాకారులందరూ తప్పనిసరిగా యాప్‌లో నమోదు కావాలని సూచించారు. శాప్ కార్యకలాపాలను ప్రచార, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతం చేయాలని, క్రీడాకారుల విజయాలను ప్రచారం చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు.

జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే కు భారతరత్న అవార్డు ఇవ్వాలని ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు గొర్రె శ్రీనివాస చక్రవర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కులగనన చేసి బీసీల జనాభా నిష్పత్తి ప్రకారము వారికి రాజ్యాధికారాన్ని, విద్య, ఉద్యోగ, ఆర్థిక వనరుల పంపిణీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగొర్రె.శ్రీనివాస చక్రవర్తి , డాక్టర్ విశ్వనాథ్ ,పార్టీ నాయకులు, బీసీ సంఘ ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు సామాజిక ఉద్యమానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు. స్త్రీ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేసిన గొప్ప వ్యక్తిని, తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పించి స్త్రీలు బాలిక విద్యకు కృషి చేసిన మహాత్ముడని పేర్కొన్నారు ....జ్యోతిరావు పూలే భారతీయులంతా ఒకటే అని, సమాజంలో అసమానతలకు రూపు మాపి ప్రతి ఒక్కరూ సమానమే అనే భావనకు ఆద్యుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాటం చేయడంతో పాటు సాధికారత దిశగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. గాంధీజీ కంటే ముందే మహాత్మా అని బిరుదు పొందడం ఆమన దార్శనీకతకు నిదర్శనం అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలే కి భారతరత్న అవార్డు ఇవ్వాలని అన్నారు.

రెజ్లింగ్ క్రీడాకారులకు అభినందన

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: ఇటీవల రాజమండ్రి లో జరిగిన. రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పతకాలు సాధించిన ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ క్రీడాకారులను పాఠశాల కమిటీ కార్యదర్శి కె ఎల్ వి మోహనరావు శుక్రవారం అభినందించారు. ఈ సందర్భం గా జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ కమిటీ చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బాక్సింగ్,రెజ్లింగ్, రగ్బీ, ఫెన్సింగ్,తైక్వాండో క్రీడలకు పూర్తి క్రీడా సదుపాయాలు తమ పాఠశాలలో ఉన్నాయని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పోటీల్లో చక్కటి ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు.ప్రతి ఏడాది ఈ క్రీడల్లో తమ పాఠశాల నుంచి జాతీయ పోటీలకు రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని,జాతీయ పోటీల్లో పతకాలు సాధించడమే లక్ష్యం గా తమ విద్యార్థులు సాధన చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో బి.కుమార్, సి హెచ్ తునిల్, లు బంగారు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు తెలిపారు.అదేవిధంగా కె.యామిని,ఎస్.కుమార్ లు రజిత , సి హెచ్ మోహన వంశీ, సి హెచ్ కుమార్ రెడ్డి,ఎం.శివ నాగ లక్ష్మీ లు కాంస్య పతకాలు గెలుపొందారు తెలిపారు.పతకాలు సాధించిన విద్యార్థులను తర్ఫీదు ఇచ్చిన పి ఇ టి ఎం వి సత్య ప్రసాద్ ను కమిటీ అధ్యక్షులు టి.శేషయ్య,ప్రధాన కార్యదర్శి, కరస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య,కోశాధికారి జి.బాబా విజయ కుమార్,పాఠశాల ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి బి బ్రహ్మేశ్వరరావు లు అభినందనలు తెలిపారు.

నగరంలో కృష్ణ సాంమ్ సియారామ్ హాస్పిటల్ ప్రారంభం



విశాలాంధ్ర విజయవాడ (ఎడ్యుకేషన్) : నగరంలో నూతనంగా ఏర్పాటుచేసిన కృష్ణ సాంమ్సియారామ్ హాస్పిటల్ ను శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, ఉమామహేశ్వరరావు లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైద్య సేవలో చిన్నారుల వైద్య సేవలు అనేవి అత్యంత కీలకమైనవన్నారు. అలాంటి చిన్నారులకు అత్యవసరమైన ఆధునిక వైద్య సేవలను, అందుబాటులోకి తీసుకువచ్చిన హాస్పిటల్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పీడియాట్రిషన్ డాక్టర్ ఎం.నీలిమ మాట్లాడుతూ సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులో ఉండాలని లక్ష్యంతో హాస్పిటల్ స్థాపించామన్నారు. అన్ని వైద్య సేవలో చిన్నారుల వైద్య సేవలు అనేవి అత్యంత క్లిష్టమైన వైద్య సేవలన్నారు. అలాంటి చిన్నారుల వైద్య సేవలలో అన్నిరకాల పీడియాట్రిక్ ఎమర్జెన్సీ ఎన్.ఐ.సి యూ, పి.ఐ.సి.యూ, పిల్లల యూనిట్, గర్భిణీ స్త్రీల గర్భస్థ శిశు ప్రత్యేక విభాగము, అన్ని రకాల మల్టీ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్టులు డాక్టర్ మాలెపాటి షాలిని, డాక్టర్ హిమ వర్ష, మార్కెటింగ్ మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి కోకోనట్ కేఫ్ 'కోకో మున్జ్' ప్రారంభం



విశాలాంధ్ర -విజయవాడ (లబ్బీపేట) : కొబ్బరి మార్కెట్ విస్తరణతో రైతుకు లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తెలిపారు. పటమట ఫన్ టైమ్ రోడ్డులో ఏర్పాటు చేసిన భారతదేశంలో మొట్టమొదటి కోకోనట్ కేఫ్ 'కోకో మున్జ్'ను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు ప్రారంభించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ కొబ్బరి సహజమైన ఉత్పత్తి అన్నారు. ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. కొబ్బరితో అనేక రకాల ఉత్పత్తులు తయారు చేయవచ్చన్నారు. ఇలాంటి కేఫ్ లు ప్రోత్సహించడం ద్వారా రైతులకు మంచి జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ కొబ్బరి అంటే కేవలం వాటర్, జ్యూస్ మాత్రమే తెలుసన్నారు. ఈ సందర్భంగా వేపూరి ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వెంకట వికాస్ వేపూరి మాట్లాడుతూ కోకో మున్జ్ ఆలోచన రైతులకు గౌరవం ఇవ్వాలన్న ప్రయత్నంలో భాగమన్నారు.

బలహీన వర్గాల భవితకు మార్గదర్శి పూలే

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పట్టణ వైసిపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక బంగ్లా వద్ద పూలే విగ్రహంకు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన మహనీయుడు పూలే అని, బాలికల విద్యావ్యాప్తికి ప్రత్యేక పాఠశాలలు స్థాపించి పాటుపడిన అభ్యుదయ వాదిగా ఆయన చిరస్మరణీయుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుండికోట కోటేశ్వరరావు, వైయస్ఆర్ పార్టీ నాయకులు శెట్టిపల్లి పూర్ణ, దాదినబోయిన ఏడుకొండలు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా విద్యకు మార్గదర్శి పూలే

విశాలాంధ్ర - రెంటచింతల : సామాజిక సమానత్వానికి, మహిళా విద్యకు మార్గదర్శిగా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం జీవితాంతం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్తయని వక్తలు కొనియాడారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మోహన్, కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మోహన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే కృషి చిరస్మరణీయం అని పేర్కొన్నారు. సమాజాభ్యుదయం స్త్రీ విద్యతోనే సాధ్యమని భావించి ఎంతో కృషి చేశారన్నారు. కన్నెగంటి ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘసంస్కర్తగా పూలే అందించిన సేవలను వివరించారు. అలాగే మాచర్ల డివిజన్ కార్యాలయంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ చంద్రశేఖర్, విద్యుత్తు బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, ఏఈ సిహెచ్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొని పూలే సామాజిక సేవలను స్మరించి పూలే విగ్రహానికి నివాళులర్పించారు.

మోటార్ బైకుల దొంగ అరెస్ట్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మోటార్ బైక్‌ల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అర్బన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ పి రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిలకలూరిపేట పట్టణం జాలయ్యకాలనీకి చెందిన మాచర్ల ఏసు ఎలియాస్ వేణు దురలవాట్లకు బానిసై బైకుల దొంగతనాలకు పాల్పడుతున్నాడు. శుక్రవారం పట్టణ పోలీసులు ఏఎంసీ చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా స్కూటీపై వస్తూ పోలీసులను చూసి వెనుక్కు తిరిగి వెళుతున్న క్రమంలో వెంబడించి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి వివిధ ప్రాంతాలలో దొంగించిన 17 మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇతనిపై మార్టూరు, బల్లికురువ, అద్దంకి పోలీస్ స్టేషన్లలో బైక్ దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి. సమావేశంలో పట్టణ ఎస్ఐ డి చెన్నకేశవులు, ఏఎస్ఐలు శ్రీనివాసరావు, వలి సిబ్బంది పాల్గొన్నారు.

సెలవు రోజుల్లోనూ ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లు

50శాతం రాయితీ ఈ నెలాఖరి వరకు గడువు పెంపు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆస్తి పన్ను చెల్లించటానికి మూడు రోజులే గడువు ఉన్న నేపథ్యంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయాల్లోని ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లు ఏప్రిల్ 12,13,14 సెలవు దినాలయినప్పటికీ పని చేస్తాయని నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి పన్ను వడ్డీపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 50 శాతం రాయితీని వినియోగించుకొని పన్ను చెల్లించడానికి గడువును ఈ నెల ఆఖరు వరకు పొడిగించారు. సెలవు రోజుల్లోనూ పన్ను చెల్లించడానికి వచ్చే వారికి వీలుగా ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు పని చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. వడ్డీ రాయితీతో పన్ను చెల్లించడానికి చివరి అవకాశమని, ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళగిరి ప్రధాన కార్యాలయం, తాడేపల్లి కార్యాలయాల్లోని ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లలో పన్ను చెల్లించి, నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

వక్ఫ్ బిల్లు వెనక్కి తీసుకోవాలని నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-నరసరావుపేట: కేంద్ర ప్రభుత్వం ముస్లిం లకు వ్యతిరేకంగా అమలులోకి తెచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో శుక్రవారం భారీ శాంతి నిరసన ర్యాలీ జరిగింది ఈ ర్యాలీ స్థానిక ఈద్గా గ్రౌండ్ ప్రకాష్ నగర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఫ్లైఓవర్ మీదుగా మల్లమ్మ సెంటర్, గాంధీ చౌక్, గడియారం స్తంభం సెంటర్, మున్సిపల్ కార్యాలయం మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగింది. దారి పొడవున రాజ్యాంగాన్ని కాపాడాలని, హక్కులను కాపాడాలని, మతసామరస్యాన్ని కాపాడాలని, అన్ని మతాలను సమానంగా చూడాలని, నల్ల చట్టాలను రద్దు చేయాలని, వక్ఫ్ బిల్లు వెనక్కు తీసుకోవాలని, హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ పలు నినాదాలు చేశారు. ఈ శాంతి ర్యాలీ లో మౌలానా షాహిద్ రాజా, ముఫ్తీ రైస్ అహమ్మద్, రఫీ మౌలానా, మౌలన బాసిత్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ మీరవలి, మాజీ కౌన్సిలర్లు షేక్ మస్తాన్ వలి, అబ్దుల్ గఫర్, సమైక్యా ఆంధ్ర ప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె. జిలాని మాలిక్,ఎంఐఎం మస్తాన్, కరిముల్లా, గోల్డ్ గఫర్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, పిడిఎం నాయకులు నల్లపాటి రామారావు, సిఐటియు జిల్లా నాయకురాలు శివకుమారి,సిఐటియు నరసరావుపేట డివిజన్ నాయకులు సిలార్ మసూద్, న్యాయవాదులు షరీఫ్,రజాక్,ఎల్ఐసి ఏజెంట్ ఏఓఐ యూనియన్ నరసరావుపేట అధ్యక్షులు నభి బాజీ, ఖాదర్ బాషా, చాంద్ బాషా, రహేమాన్,మాబు, రఫీ,మన్నాన్ షరీఫ్, జికె కరిముల్లా, ఖలీల్, జానీ, రబ్బాని,సమీవుల్లా, నాగూర్,నన్నేసా,షేక్ అల్లాబక్ష్ ,బాజీ, సుభాని, భాష, మరియు నరసరావుపేట నియోజకవర్గంలో ఉన్న ఆయా మసీదుల పేష్ మామ్ లు, మౌజన్ లు, ముఫ్తీ లు, మౌలాలు, మత పెద్దలు, ముస్లిం యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ లోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు బందోబస్ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కు ముస్లిం జేఏసీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు.

సోషల్ టీచర్ శిరీషకు ప్రతిభ అవార్డు

విశాలాంధ్ర - పెదకూరపాడు: శ్రీనివాస హై స్కూల్ మరియు సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోషల్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న , రెబ్బవరపు. శిరీష కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్లు సౌత్ రన్ ప్రైవేట్ లెక్చరర్ టీచర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య తెలిపారు. జలాల్ పురం గ్రామానికి సంబంధించిన శిరీష 12 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ అంకిత భావంతో క్రియాశీలగా పనిచేస్తు విద్యార్థుల అభివృద్ధికి పాటుపడుతున్నారు , విద్య సామాజిక సేవారంగంలో విశేషమైన కృషి చేసినందుకుగాను భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ అవార్డును ఈనెల 13న శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం గుంటూరులో ప్రాముఖ్యుల చేతుల మీదుగా అందుకుంటున్నారు, ఈ సందర్భంగా శ్రేయోభిలాషులు బంధుమిత్రులు రాజకీయ నాయకులు మీడియా తదితరులు అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపినారు .

వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-తాడికొండ : బడేపురం గ్రామం కొండపై నూతనంగా నిర్మించిన దేవస్థానంలో శ్రీ గంగా పార్వతీ సమేత ఓంకారేశ్వర స్వామి, పార్వతీదేవి మొదలైన విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. యజ్ఞ యాగాలు, వేదమంత్రాల మధ్య విగ్రహాలను ప్రతిష్టించారు. గ్రామంలో బంధువుల సందడి కనిపించింది. అన్నదానం జరిగింది. స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు తలసిల ప్రసన్న, గుంటుపల్లి మధుసూదన్ రావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మన్నే రమేష్, గాలి రమేష్, వెలినేటి కోటేశ్వరరావు, కాలిశెట్టి రంగారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో నేడు మహిళా మహోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి: కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో శనివారం ఫెమ్ ఫ్లేర్ పేరుతో మహిళా మహోత్సవం భారీ ఏర్పాట్ల మధ్య జరగనున్నట్లు ఫెమ్ ఫ్లేర్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా సరిత ఐపిఎస్ అధికారిణి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని ఆమె తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయా విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, చైర్ పర్సన్స్ డాక్టర్ రూత్ రమ్య, డాక్టర్ ఐ.గోవర్ధిని, డాక్టర్ సిహెచ్. శ్రీకావ్య, కన్వీనర్లు డాక్టర్ కె.సోని తదితరులు పాల్గొన్నారు.

డేటా స్ట్రక్చర్ పై విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర-నరసరావుపేట: స్థానిక కేసానుపల్లిలో గల ఎంఏఎం ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ విద్యార్థినులకు డేటా స్ట్రక్చర్ అనే అంశంపై ఒక రోజు వర్క్ షాప్ శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వివిఐటి యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం సి బి సాహెబ్ పాల్గొని డేటా స్ట్రక్చర్ లోని వివిధ అంశాలపై విద్యార్థిను లకు అవగాహన కలిగించారని, ఇట్లాంటి వర్క్ షాపులు విద్యార్థినుల అభ్యున్నతి కోసం తరచూగా నిర్వహిస్తామని కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు తెలియజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రామారావు మాట్లాడుతూ మార్పులను అందిపుచ్చుకోవాలంటే బేసిక్స్‌లో స్ట్రాంగ్ గా ఉండాలని తెలియజేశారు.

పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లా టీడీపీ కార్యాలయంలో : శుక్రవారం జిల్లా టిడిపి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ లింగ వ్యవస్థ, జాతి వివక్ష లేని సమసమాజ స్థాపన కొరకు కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుఖవాసి శ్రీనివాసరావు, సింహాద్రి కనకాచారి, మల్లె ఈశ్వరరావు, రావిపాటి సాయికృష్ణ, ధూళిపాళ్ల ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో : జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా హిందూ కాలేజీ కూడలిలోని పూలే విగ్రహానికి జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభివృద్ధికై తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయసాధనకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు మెహబుబ్ బాషా, నండూరి స్వామి, మంత్రి లోకేష్, వీర మహిళ సరోజినీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్పస్వామి మహా పడిపూజ

విశాలాంధ్ర - దాచేపల్లి : అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి దాచేపల్లిలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మార్మోగింది. ఆయన జన్మదిన వేడుకలను పన్నెండో వార్షిక మహా పడి పూజ సందర్భంగా అభిషేకాలు, భజన కార్యక్రమాలను కనుల పండువగా నిర్వహించారు. శుద్ధ మళయాళ సాంప్రదాయం ప్రకారం మహా గణపతి పూజ, కలశ పూజ, సుబ్రమణ్యస్వామి పూజ నిర్వహించారు. నారాయణపురంలోని బ్రహ్మనాయుడు ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలను వేలాది మంది భక్తులు, మహిళలు తిలకించారు. అన్న ప్రసాద కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

అసమానతలపై పోరాడిన పూలే

విశాలాంధ్ర- అమరావతి: అస్పృశ్యత అసమాన తలపై తిరగబడుతూ సామాజిక పరివర్తనకు సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరపట్నం రామకృష్ణ అన్నారు మండల కేంద్రమైన అమరావతి లోనే సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే.199.వ జయంతి కార్యక్రమంలో రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ ప్రజలలో చైతన్యం తెస్తూ మనిషి మనిషిగా జీవిస్తూ మనిషి హక్కుల పరిరక్షించబడే సమాజ చైతన్యం కోసం నిరంతర పరితపిస్తూ కట్టు బానిసత్వాన్ని వ్యతిరేకిస్తూ సంఘసంస్కర్తగా సమ తూలకమైన సమ సమాజ నిర్మాణం కోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి పూలే.అన్నారు.ఆయన.ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు కార్యక్రమంలో ఉదయ్ శేఖర్ రామయ్య మంత్రాలు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో..

అణగారిన వర్గాలతో పాటు కుల వ్యవస్థపై తిరగబడ్డ మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అమరావతి తహసిల్దార్ ఎం దానేలు అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.